

2వ పేజీలో...

## మూడు సమీకృత మండల పరిషత్ భవనాలకు రూ 58 కోట్లు మంజూరు

మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల్లో కొత్త భవనాలు

త్వరలో భూమిపూజలు చేయనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 04, నవంబర్ 2025 16 పేజీలు

# ఎన్నో ఏండ్లకు మళ్లీ.. తెరమీదికి

**ప్రభాతవార్త ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో నిర్మించ తలపెట్టిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అశ్వాపురం మండలం లో గోదావరి ప్రవాహం వద్ద మొదలవుతుంది. ఈ క్రమంలో సీతారామ ప్రాజెక్టు లెఫ్ట్ ఇరిగేషన్ పరిధిలో కోల్పోయిన భూములు అన్నింటికీ ఆరోజు నష్టపరిహారం ప్రభుత్వం అందించినది. మొండికుంట గ్రామపంచాయతీ శివారులోని ఫారెస్ట్ భూమి లో పోటీ పోడు భూమి వ్యవసాయం చేసుకుంటున్నామని తమకు వారసత్వంగా భూమికి సంబంధించిన పట్టాలు ఉన్నాయని దరఖాస్తు చేసుకున్న వారిని ఇది సక్రమం కాదు అక్రమం అని సంబంధిత శాఖ వారు నష్టపరిహార జాబితా నుంచి తొలగించడం జరిగినది.కానీ కొంతమంది అక్రమార్కులు ఆరోజు అటవీ భూమిని కూడా తమ తాతల ముత్తాతల పేరు మీద పట్టాలు ఉన్నట్టుగా సృష్టించి నష్టపరిహారం పొందటానికి ప్రయత్నించినారు. కానీ అప్పుడు ఉన్న అధికారులు నిశితంగా పరిశీలించి వారిని భూనిర్వాసితుల లిస్టుల నుంచి తొలగించడం జరిగినది.

2వ పేజీలో...

సీతారామా భూ సేకరణ వ్యవహారం

నష్టపరిహారమని కొత్త కథలు.?

చక్రం తిప్పేదెవరు,బలయ్యే అధికారులు ఎవరు..?

కోట్ల రూపాయల నిధులు అక్రమార్కుల ఖాతాల్లోకి..?





బిఆర్ఎస్ కార్యాలయం వద్ద జరిగింది ఎదురుదాడి మాత్రమే

నా ఇంటిపై దాడి అంటున్నావ్ ఇంటికి పత్రాలు ఉన్నాయా రేగా...

బుద్ధి తెచ్చుకొని తప్పు ఒప్పుకో

పినపాక శాసనసభ్యులు పాయం

# ట్రైలర్ మాత్రమే చూపించాం

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త, నవంబర్ 3

మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకునే క్రమంలో ఆదివారం జరిగిన సంఘటన అనుకోకుండా తమపైకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులను ఎదుర్కొనే క్రమంలోజరిగిన బి ఆర్ ఎస్ శ్రేణులు తమను అడ్డు కుని ఘర్షణ కు దిగిన సందర్భంలో జరిగిన ఎదురుదాడి మాత్రమేనని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం మణుగూరు

2వ పేజీలో...

# ట్రైలర్ చూపించామని.. సంబర పడకండి



పినపాక నియోజకవర్గ ప్రతినిధి ,ప్రభాతవార్త, నవంబర్,3

తమ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నీచర్, తగలబెట్టడం,కార్యకర్తలపై భౌతిక దాడులు చేసి ట్రైలర్ చూపించామని సంబర పడుతున్న కాంగ్రేస్ కు క్లైమాక్స్ అద్భుతంగా

క్లైమాక్స్ అద్భుతంగా మేం చూపిస్తాం...

తెలంగాణ భవన్ నా సొంత ఇల్లు

సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా...

క్యాంపు కార్యాలయాల ముట్టడి లో వెనక్కి తగ్గం

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

# శివాలయాలకు పోటెత్తిన.. భక్తులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త**

భద్రాచలం పట్టణంలో కార్తీక శోభ సంతరించుకుంది. మహేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయాన్నే పవిత్ర గోదావరి పుణ్య స్నానాన్ని ఆచరించారు. కార్తీక దీపాలను వెలిగించారు. సమీప శైవక్షేత్రాల వద్ద భక్తజనం బారులు తీరారు. పూజలు అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఉపవాస దీక్షలను ఆచరించారు. ప్రధానంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు.

2వ పేజీలో...



నేత్రపర్వంగా గోదావరి నదీ హారతి

శివాలయం వద్ద ఆకట్టుకున్న జయ కూచిపూడి నాట్య ప్రదర్శన

# ఎన్నో ఏళ్లకు మళ్ళీ తెరమీదికి

(మొదటి పేజీ తరువాయి..)

తదుపరి జరిగిన పరిణామాల నేపథ్యంలో ఎవరైతే అక్రమార్కులు ఆ నష్టపరిహారాన్ని ఆశించారో అక్రమంగా పత్రాలు సృష్టించారో వారికి నష్టపరిహారం రాకపోవడంతో పలు దఫాలుగా అధికారుల వద్ద ప్రయత్నించి విఫల ప్రయత్నాలు చేశారు.నెల్లిపాక రెవెన్యూ లో ఉన్న వేల ఎకరాల భూముల్లో తమ భూమి ఉన్నట్లు,కొంత భూమిని తమ తాతల కాలం నుండి పోడు సాగు చేసుకుంటున్నట్లు, తమ తాతల కాలం నుండి సాగులో ఉన్నట్లు అధికారులను ప్రలోభ పెట్టినా ఆరోజు వున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు,అటవీ అధికారులు,రెవెన్యూ అధికారులు త్రోసిపుచ్చారు. ఎటు చూసినా అన్ని ప్రయత్నాలు విఫలం కావటంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.పలు దఫాలుగా వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం స్థానిక సంబంధిత శాఖ అధికారులకు సమగ్ర సర్వే చేయమని ఆదేశించిన నేపథ్యంలో ఆ శాఖల అధికారులు ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు ఉన్నత అధికారులకు పంపినట్లు సమాచారం.సుమారు కోట్ల రూపాయల నగదు కోసం వెంపర్లాటుతున్నట్లు భూనిర్వాసితులమనే చెప్పుకునే ఆశావాహుల లబ్ధిదారుల ఆరాటం, అలాగే వారి వెనుక ఉండి పర్సంటేజీల కోసం ఆరాటపడే ప్రజాప్రతినిధులు సంబంధిత వ్యక్తులు అధికారులను బెదిరించి భయపెట్టి సామవేదదాన దండోపాయాల ను ప్రయోగించి వారిచే సదరు అక్రమార్కులకు అనుకూలంగా నివేదికలు తయారు చేపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అసలు నిజంగా భూనిర్వాసిత రైతులే అయి ఉంటే ఆరోజు ఎందుకు వారిని ఎంపిక చేయలేదు.ఈరోజు మళ్లీ ఎందుకు తెర మీదికి వచ్చినది,కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుందా,ఉన్నత అధికారులకు, క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారులు తప్పుడు సమాచారం పంపుతున్నారా,ఆరోజు పనిచేస్తున్న అధికారుల లోపమా, లేదా ఈరోజు పని చేస్తున్న అధికారుల ధన లాభాపేక్షా, అనేది తేలాల్సి ఉంది. ఉన్నత న్యాయస్థానాన్ని తప్పు పట్టించే అంత స్థాయికి ఎదిగిన అధికారులు ఎవరు అనేది తేలాల్సి ఉంది. కానీ కొంతమంది వేరే వ్యక్తులు అదే భూమిలో నష్టపరిహారం కోరుతున్న దృష్ట్యా వారు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు కూడా మరొకసారి జరిగిన పరిణామాల దృష్ట్యా రీ సర్వే చేయాలని తాత్కాలికంగా జాప్యం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సదరు అక్రమార్కులు క్రింది స్థాయి అధికారులకు నష్టపరిహారం ఇవ్వాలి అని దరఖాస్తులు సోమవారం పెట్టుకున్నారు. అసలు ఈ వ్యవహారంలో నిజమెంత అబద్ధం ఎంత అనేది తేలాల్సి ఉంది

# ట్రైలర్ మాత్రమే చూపించాం

(మొదటి పేజీ తరువాయి..)

క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పై మండిపడ్డారు. కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ట్రైలర్ మాత్రమే చూపించారని,పూర్తి స్థాయిలో రంగం లోకి దిగితే నీ సోషల్ మీడియా ,ఫేస్ బుక్ కంటికి కనిపించకుండా పోతాయని హెచ్చరించారు.తమ కార్యకర్తలను రౌడీలు, గుండాలు అంటున్న కాంతారావు ను పద్ధతి మార్చుకోవాలన్నారు .సమస్యల పట్ల అవగాహన లేదు,సమాజం గురించి ఏమాత్రం తెలియదు, నియోజకవర్గానికి దిక్కులు, సరిహద్దులు తెలియకుండానే రెడీమేడ్ గా ఎమ్మెల్యే అయిన కాంతారావు కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను,నమ్మకాన్ని తాకట్టు పెట్టి బిఆర్ఎస్ అమ్ముడు పోవటమే కాకా ఇందిరమ్మ భవన్ ను తెలంగాణ భవన్ గా మార్చటం మూలంగానే కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతిని పార్టీ కార్యాలయం స్వాధీనం చేసుకున్నారు అని పాయం తెలిపారు. ఇందిరమ్మ భవన్ లో ప్రతి ఇటుక ఆత్మ రేగా చర్యలకు ఘోషిస్తుందన్న పాయం బుద్ధి మార్చుకొని,తప్పు ఒప్పుకుని కార్యాలయం గౌరవంగా అప్పజెప్పాలని కాంతారావు కు హితవు పలికారు.సామరస్యంగా పార్టీ కార్యాలయం స్వాధీనం చేసుకుని తాళాలు వేసి వస్తాం అని వెళ్లిన తమ కార్యకర్తల పై కార్యాలయంలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు నోటికి వచ్చినట్లు దూషించి,గల్లాలు పట్టి బయటకు తోసివేయటమే ఘర్షణకు దారితీసింది అని ,రేగా తమ శ్రేణులను రెచ్చగొట్టి తన కనుసన్నల్లోనే దాడికి పురి గొల్పాడని పాయం ఆరోపించారు. తమ కార్యకర్తలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్న ఎమ్మెల్యే పాయం తమ కార్యకర్తలు ఆఫీస్ స్వాధీనం కోసం చేసిన ప్రయత్నం వంద కి వంద శాతం కరెక్టే నాని సమర్థించారు. తాము ఎవరి పై భౌతిక దాడులకు పాల్పడలేదని ఆ సంస్కృతి తమకు లేదన్నారు.భౌతిక దాడులు జరపడం, జీరో ఇసుక దందాలు చేయటం, భూములు గుంజు కోవటం, గంజాయి ముఠాలను ప్రోత్సహించడం లాంటి కార్యక లాపాలు రేగా కె తెలుసునన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇప్పుడే ప్రశాంతం గా ఉన్నారని,ఉడత ఊపులతో, తాటాకు చప్పుళ్లతో బెదిరించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. ముమ్మాటికీ కాంతారావు కబ్జా లో ఉన్న తెలంగాణ భవన్ కాంగ్రెస్ కార్యకర్తల రెక్కల కష్టం తో నిర్మించిన ఇందిరమ్మ భవన్ మాత్రమే అని పాయం పేర్కొన్నారు. 1987 ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం దాతలు పిళ్ళారి శెట్టి సత్యనారాయణ స్వయంగా దానం చేసిన భూమి నాది అని కాంతారావు స్వాధీనం చేసుకోవటం దుర్మార్గపు చర్య అని ఎమ్మెల్యే పాయం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇందిరమ్మ భవన్ తమ పార్టీ కార్యకలాపాలు నిర్వహించుకోవటానికి ,రేగా ప్రధాన అనుచరుడు గా 2023 వరకు ఉన్న చందా హరికృష్ణ వద్ద తన అనుచరుడు నవీన్ పేరిట కొనుగోలు చేసిన పత్రాలు మీడియా కు చూపించిన ఎమ్మెల్యే పాయం అన్ని హక్కులూ తమకే ఉన్నాయని రేగా ప్రెస్ మీట్ పెట్టి తప్పు ఒప్పుకొని తప్పుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం చట్టం అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన రేగా నిజంగా వాటి పై విశ్వాసం ఉంటే దాడి చేసింది కాక తమపై కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ,కార్యకర్తల కోసం ప్రాణ త్యాగానికి కూడా తాను సిద్ధం అని ,ఒక్క కార్యకర్తపై మీ రెండు చేతులు పడితే ,మీ పై నాలుగు చేతులు పడతాయన్న విషయం గుర్తు పెట్టుకోవన్నారు. ఇదే సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, అటవీశాఖ చైర్మన్, పొదెం వీరయ్య మాట్లాడుతూ... అమ్ముడు పోవటం, అమ్ముకోవటానికి అలవాటు పడ్డ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తక్షణమే తన తప్పుడు విధానాలకు స్వస్తి పలికి పార్టీ కార్యాలయాన్ని బేషరతుగా తమకు అప్పజెప్పాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పిరినాకి నవీన కూచిపూడి బాబు,ఒరుగంటి బిక్షమయ్య, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తరుణ్ రెడ్డి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రయిలర్ చూపించామని సంబర పడకండి

(మొదటి పేజీ తరువాయి..)

మేము చూపిస్తామని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వ్యాఖ్యానించారు. సోమవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ముమ్మాటికీ తెలంగాణ భవన్ తనదే అని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 284 లో కురి సమ్మయ్య హక్కు దారుడి గా ఉన్న భూమిని ఆయన వారసుడు నర్సింహారావు వద్ద నుంచి కొనుగోలు చేశానని తెలిపారు.ఏజెన్సీ చట్టాలకు లోబడి సంస్థలు,ట్రస్టుల పేరిట గిరిజనేతర వ్యక్తుల భూ హక్కుల బదలాయింపు, కొనుగోలు చెల్లదన్న కనీస పరిజ్ఞానం లేని వ్యక్తులు మేము భూమి కొన్నామని,దాత ఇచ్చాడని చెప్పడం విడ్డురంగా ఉందని రేగా అన్నారు.డిఎంఎఫ్ టి నిధులు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తే ..సమాధానం చెప్పలేక సమస్యను పక్కదారి పట్టించడానికే బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాలపడ్డాయని రేగా ఆరోపించారు. ఈ భూ వివాదం తన దృష్టిలో చాలా చిన్న విషయం అని తమ అధినాయకత్వం అనుమతి ఇస్తే పార్టీ కోసం ఇంత కంటే మంచి భవన్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి నిర్మాణము పూర్తి చేస్తా అని ప్రకటించారు. న్యాయవ్యవస్థ పై గట్టి నమ్మకం ఉందని చట్టాలకు లోబడి,రాజ్యాంగ బద్ధంగా,ప్రజాస్వామ్య హితంగా వ్యవహారి స్తామని రేగా తెలిపారు. అధ్వాన్నమైన రోడ్ల పై జరుగుతున్న ప్రమాదాలకు చలించి జిల్లా కు రావాల్సిన నిధులు పక్క జిల్లాలకు మళ్లిస్తు న్నారని యుద్ధం చేస్తుంటే, ఆత్మస్థైర్యం దెబ్బతీ యలని దాడులు చేస్తే భయపడే వారు ఇక్కడ లేరన్నారు. సమాచారం కొసం ఆర్టీఐ లో దరఖా స్తు చేశామని అతి త్వరలో ఆ విషయా లన్నీ వెల్లడి చేస్తా అన్నారు.ఎన్ని అడ్డంకులు సృష్టిం చినా ఈ నెల 7 తలపెట్టిన ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయాల ముట్టడి అగదన్నారు.ఈ సమా వేశంలో పార్టీ నేతలు పోశం నర్సింహారావు,కురి నాగేశ్వరరావు, సతీశ్ రెడ్డి ,కుంట లక్ష్మణ్, నుకారపు రమేష్,అడపా అప్పారావు,ఎడ్ల శ్రీను, అక్కినర్సింహారావు, ముద్దంగుల కృష్ణ,తాత రమణ,యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సోమవారం శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

(మొదటి పేజీ తరువాయి..)

స్వామి వారు భక్తులకు చందనాలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అర్చకస్వాములు విభూతితో భస్మార్చన, చందనాచన, పుష్పార్చన, తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు. భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు దామోదర్ రావు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం భక్తులతో కలిసి కార్తీక దీపాలను వెలిగించారు. "మహిళా భక్తులు శివలింగం ఆకారంలో దీప ప్రమిదలను అమర్చిన తీరు మరింత ఆకట్టుకుంది." అదేవిదంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అదేవిధంగా దేవస్థానం ఆధ్వర్యంలో శివాలయం వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రెండో సోమవారం జయ కూచిపూడి కలక్షేత్రం బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కూచిపూడి నాట్య ప్రదర్శన వీక్షించిన భక్తులు మంత్రముగ్ధులయ్యారు. ప్రదర్శన అనంతరం తమ కరధ్వనాలతో అభినందనలు వర్షం కురిపించారు. అదేవిధంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లోని సామవేద పండితులు డి. వి. ఎస్. ఎస్. సన్యాసిశర్మ శ్రీ లలితా సహస్రనామ పారాయణను పఠింపజేశారు. పట్టణ వాసులు శ్రద్ధగా ఆలకించారు.

### కన్నులవిందుగా గోదావరి నదీ హారతి

కార్తీక మాసంలోని సోమవారంను పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. దామోదర్‌రావు ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని అర్చకస్వాములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సాయంత్రం దేవస్థాన యంత్రాంగం వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్ఛరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు.

# మూడు సమీకృత మండల పరిషత్ భవనాలకు రూ 58 కోట్లు మంజూరు

మధిర నవంబర్ 3 ప్రభాతవార్త



మధిర నియోజకవర్గం లో మూడు కొత్త మండల పరిషత్ కార్యాలయాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ 58 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు రోడ్లు భవనాల శాఖ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ముందుకు సంబంధించి పరిపాలన ఆర్థిక శాఖల అనుమతులతో కూడిన మంజూరు పత్రాన్ని సోమవారం విడుదల చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ పాటు రెండంతస్తుల తో నిర్మాణం చేపట్టనున్నమీకృత మండల కార్యాలయాల భవనాల కు తొలి విడతలో మధిర ఎరుపాలెం బోనకల్ మండలాలకు ప్రాధాన్యత కల్పించారు. మధిర మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టనున్న ఈ భవనానికి రూ 21 కోట్లు,ఎర్రుపాలెంకు రూ 18.75 కోట్లుబోనకల్లు కు రూ.18.25 కోట్లు మంజూరు చేశారు. మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల పరిధిలో మౌలిక అవసరాల అభివృద్ధి చర్యలకు గాను పూర్తిస్థాయిలో దృష్టి సారించి నిధుల కేటాయింపు కు డిప్యూటీ సీఎం కృషి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల రోజుల కాలంలో 48 కోట్లతో విద్యుత్ శాఖకు సంబంధించి ఐదు నూతన సబ్స్టేషన్ల నిర్మాణం మధిర పట్టణంలో అంతర్గత విద్యుత్ లైన్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విభాగం ద్వారా మండలాల్లో ప్రధానంగా అవసరమైన రహదారుల మరమ్మత్తులు విస్తరణ పనులకు గాను 57.78 కోట్లను విడుదల చేయగా ఈ పనులకు సంబంధించి త్వరలోనే భూమి పూజలు చేయనున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో మోడల్ నియోజకవర్గంగా రాష్ట్రంలోనే మధిరను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి విభాగానికి సంబంధించి అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమంలో నిధులను మంజూరు చేస్తూ పనులను కూడా అదే క్రమంలో త్వరితగతిన పూర్తిచేసే విధంగా స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ ఉండడం గమనించాల్సిన అంశం.

# 28 కేజీల గంజాయి పట్టివేత.

## ఇద్దరు నిందితుల అరెస్ట్. రైల్వే సీఐ అంజలి.

*ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.*

ఖమ్మం రైల్వే స్టేషన్లో సోమవారం జీఆర్పి ,ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహి్నా చగా అనుమానాస్పదంగా చిక్కిన ఇద్దరు వ్యక్తుల నుంచి రెండు బ్యాగుల్లో సుమారు 5.15 లక్షల విలువగల 28 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం జి ఆర్పి సిఐ ఎన్ అంజలి తెలిపారు. ఖమ్మం రైల్వే స్టేషన్ 2వ ప్లాట్ఫారం పై జనరల్ తనిఖీలు చేయుచుండగా ఫుటఓవర్ బ్రిడ్జి దగ్గర రెండు బ్యాగ్ లతో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేరు: సోమనాథనాగ, నివాసం జాన్వాపార్క్, మాకుండాపూర్, జాన్వాపార్క్, బౌద్ధ, ఒడిశా అని రెండవ వ్యక్తీ పేరు సుశీల కున్నారా నివాసం పూర్ణమానిత్రి, ఒడిశాగా, అంగుళ, ఒడిశా అని తెలిపినారు. వారి రాష్ట్రంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి షోలాపూర్ లో అధిక ధరకు అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉదేశ్యం తో ఏ విదంగానైన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించలి అని వారు ఇద్దరు కలిసి ఒరిస్సా లో ఒక ఐదు గంజాయి ప్యాకెట్ లు తక్కువ ధరకు కొనుగోలు చేసి రెండు బ్యాగ్ లో అట్టి గంజాయి ప్యాకెట్ లను పెట్టుకొని రెండవ తేదీ సాయంత్రం సమయం లో షోలాపూర్ వెళ్ళుట కొరకు, భునేశ్వర్ రైల్వే స్టేషన్ నందు కోణార్క్ ఎక్స్ప్రెస్ నందు ఎటువంటి ప్రయాణపు టికెట్ లేకుండా స్లీపర్ కోచ్ నందు ఎక్కి ప్రయన్నిచు చుండగా సోమవారం ఉదయం సమయం లో టీసీ టికెట్ ను చెక్ చేస్తూ ఉండగా వారి దగ్గర టికెట్ లేనందున భయం వేసి ఖమ్మం రైల్వే స్టేషన్ లో



దిగినారని, తర్వాత వచ్చే వేరే రైలుబండి ఎక్కి షోలాపూర్ వెళ్ళాలి అనే ఉద్దేశంతో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్: 2 పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద వేచి ఉండగా రైల్వే పోలీస్ ఖమ్మం వారు పట్టుకున్నారు రెండు బాగ్స్ లో అందులో 10,18కేజీలు గంజాయి ,సుమారు రూ. 5,15,000,గంజాయిని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు కాజీపేట రైల్వే కోర్టుకు పంపించి కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఖమ్మం లైన్ అంజలి తెలిపారు. ఈ తనిఖీల్లో జి ఆర్ పి ఎస్ ఐ జె సురేష్, జి ఆర్ పి, ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# ముత్తగూడెంలో మహిళ దారుణ హత్య....


### కత్తులతో పొడిచి చంపిన బంధువులు.. పరారీలో నిందితులు

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వా*

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. దగ్గరిబంధువులే ఆమెను కత్తులతో పొడిచి చంపారు. ఆమె కుమారుడిపై కూడా కత్తులతోదాడి చేయడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...ముత్తగూడెం గ్రామానికి చెందిన గునిగంటి నాగమణి (45) తన కుమారుడుమహేశ్ కు అదే గ్రామంలో ఉంటున్న తన అన్న మోటపోతుల వెంకటేశ్వర్లు కుమార్తె అఖిలను ఇచ్చి నాలుగు ఏండ్ల క్రితం వివాహం జరిపించారు. ఏడాది కాలంగా మహేశ్, అఖిల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో మహేశ్ కోర్టుద్వారా విడాకులు తీసుకోవడం జరిగింది. అయితే సోమవారం ఉదయం వెంకటేశ్వర్లు, అతని భార్య



అనిత, కుమారుడు మనోజ్ లు కూతురు అఖిలను తీసుకుని నాగమణి ఇంటికి పంపించడానికి వెళ్లారు. తమ కూతురిని కాపురానికి పంపించాడానికి వచ్చామని చెప్పగా వారిని చూసిన అఖిల భర్త మహేశ్ అఖిల అంటే తనకు ఇష్టం లేదని ఆమె తన ఇంటికి రావద్దని మహేశ్ తెగేసిచెప్పాడు. దీంతో వారు అఖిలను తీసుకుని తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. కొంసమయం తరువాత వెంకటేశ్వర్లు కుమారుడు మనోజ్, వెంకటేశ్వర్లు బావమరిది అయిన డోర్నకల్ మండలం, సంకీస గ్రామానికి చెందిన యల్ది వెంకన్నలు ఇద్దరు కలిసి కల్లుగీసే కత్తులు, కారంపొడి, కర్రలు తీసుకుని ద్విచక్రవాహనంపై నాగమణి ఇంటికి చేరుకుని



మహేశ్ ను కంట్లో కారంపొడి కొట్టికత్తులతో దాడి చేశారు. వారిని అడ్డుకోబోయిన నాగమణిని కత్తితో విచక్షణారహితంగా పొడవడంతో నాగమణి అక్కడికక్కడే మృతి చెందింది. కేకలు విని భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుంటున్న గ్రామస్తులను చూసి మనోజ్, వెంకన్నలు అక్కడినుండి పారిపోయారు. తీవ్ర గాయాలతో కిందపడిపోయిన మహేశ్ ను వెంటనే గ్రామస్తులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నాగమణి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగమణి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి నాగమణి కుటుంబ సభ్యులు ఇచ్చిఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ ముష్కరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కన్నతల్లిని కడ చేర్చిన కసాయి కొడుకు

*తిరుమలాయపాలెం, నవంబర్ 03(ప్రభాత వార్త)*



మద్యానికి బానిసైన కొడుకు కన్నతల్లిని కడతేర్చిన సంఘటన మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాకరవాయి గ్రామానికి చెందిన మందుల బుబా(57)ను కన్న కొడుకు మధు మద్యం మత్తులో గొడ్డలి కర్రతో తలపై విచక్షణ రహితంగా కొట్టి తల్లిని వదిలేసి ఇంట్లోకి వెళ్లి నిద్రించాడని, పొద్దున్నే చూసేవారికి ఆమె మృతి చెందిందని తెలిపారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ కూచిపూడి జగదీష్ సిబ్బంది సంఘటన స్థలాన్ని!!పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతిదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు వార్తలు తెలిపారు. మందుల బుబా కాయకాష్టం చేసుకుని ఎదిగిన కొడుకుని సాకుతు వస్తుందిమని, మధు భార్య సుమారు 20 సంవత్సరాల క్రితం అతనితో జీవించడం కష్టమని బావించి అతనిని వదిలి వెళ్లి ఒంటరిగా తన పిల్లలతో జీవిస్తుందని తెలిపారు. ఇదే సమయంలో మద్యానికి బానిసైన మధు ఆదివారం అర్ధరాత్రి సొంత తల్లిని మద్యం సేవించడానికి తన పింఛన్ డబ్బులు ఇవ్వనందుకు ఘర్షణపడి గొడ్డలితో కొట్టినట్లు స్థానికులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో 8 మందికి గాయాలు

*నడిగూడెం, నవంబర్ 3,(ప్రభాతవార్త)*

మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ఆటో టైరు పగిలి ఒకవైపు కిందకు పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న 8 మందికి స్వల్ప గాయాలైనట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని నడిపితే ఆటోలు సీజ్ చేస్తామని ఎస్సై తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారు సురక్షి తంగా ఉన్నట్లు స్వల్ప గాయాలతో బయటపడ్డట్టు తెలిపారు.

## అధ్వాన్నంగా రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా ఉందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తెలిపారు. రోడ్డుపై బురద నీరు, రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు ఉన్నాయని, అదేవిధంగా లైట్ లు ఉన్నా రాత్రి పూట వెలగడం లేదని, వెంటనే ఇట్టి రోడ్డు శుభ్రంగా ఉండే విధంగా సింగరేణి ఆర్జీ 1 యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి ఆర్జీ I జీఎం కార్యాలయంలో క్యాంప్

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో రిటైర్డు ఉద్యోగులకు పెన్షనర్స్ లైవ్ సర్టిఫికేట్ క్యాంప్‌ను సోమవారం సిఎంపిఎఫ్ కమిషనర్ పచౌరీ, అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్, ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ క్యాంప్ రెండు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు.




## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

*కారేపల్లి నవంబర్3ప్రభాతవార్త*

కారేపల్లి ఇల్లందు ప్రధాన రహదారి మార్గంలో సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందు తండా గ్రామానికి చెందిన చెందిన విఘ్నేశ్వరి(22), వినయ్ (20) ద్విచక్ర వాహనంపై ఇల్లందు శ్రీ చైతన్య కాలేజీకి వెళ్లే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో దీంతో విఘ్నేశ్వరి వినయ్ లు గాయాల పాలయ్యాడు. బాధితులను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు సమాచారం తెలుసుకున్న కారేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఢీ కొట్టి వెళ్తున్న లారీని అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు.

## ప్రైవేట్ లెక్చరర్ నవీన్ మృతి

*మధిర నవంబర్ 3 ప్రభాతవార్త*



దెందుకూరు గ్రామానికి చెందిన అమర్నేని నవీన్ (38) అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఈయన 15 ఏళ్ల కాలంగా మధిర పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో కళాశాలలో అధ్యాపకునిగా పని చేశారు. ఈయనకు భార్య ఉన్నారు. విద్యార్థులతో స్నేహంగా ఉండి వారిలో ప్రతిభను వెలికి తీసేందుకు ఆయన కృషి చేసే వారిని పలువురు సహచర అధ్యాపకులు పేర్కొన్నారు. ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పట్టణ ప్రముఖులు విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి తాత్కాలిక సెలవును ప్రకటించాయి.

## కరెంటు స్తంభాన్ని ఢీకొన్న కారు... తప్పిన ప్రమాదం

*జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 3:*



పడమర నర్సాపురం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని సోమ వారం కారు ఢీకొన్న సంఘటనలో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందినవారు భద్రాచలం పుణ్యక్షేత్రానికి దైవదర్శనానికి వెళుతుండగా పడమట నరసా పురం గ్రామం వద్ద కారు అదుపుతప్పి తొలుత రోడ్డు పక్కనే ఉన్న మైలురాయిని ఢీకొంది. అదే వేగంతో కరెంటు స్తంభాన్ని కూడా ఢీకొట్టడంతో స్తంభం విరిగి పో యింది. ప్రమాదంలో కారు ముందు భాగం, కుడి వైపున పూర్తిగా దెబ్బ తింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయాలు లేకుండా బయట పడ్డారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

*తిరుమలాయపాలెం, నవంబర్ 03 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘట!!!నసోమవారం చోటుచేసుకుంది. కేశవపురం గ్రామానికి చెందిన దొడ్డ రామయ్య జయమ్మ దంపతుల కుమారుడు వినయ్ (24) పుట్టుక అంగవైకల్యుడు. పశువుల కాపరిగా (మేకలు) జీవనం సాగిస్తున్నాడు. మహబూబాద్ జిల్లా కొరవి మండల కేంద్రంలో సోమవారం తన అమ్మమ్మ ఇంటింకి వెళ్ళి మేకలను అక్కడ ఉంచి తిరిగి వచ్చి కేశవపురం గ్రామ సమీపంలో కన్నెబోయిన వీరస్వామి వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందినట్టు గ్రామస్థులు తెలిపారు. రామయ్య జయమ్మ దంపతులకు ముగ్గురు సంతానం కాగా, ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. కొడుకు వినయ్ మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

**టెండర్ ప్రకటన**

మైరాడా ప్రాజెక్ట్
టెండర్ నెం : MYRADABCM/01/2025-26
భద్రాచలం, తేదీ:03-11-2025
మైరాడా ప్రాజెక్ట్, భద్రాచలం ప్రకటించిన టెండర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామముల పరిధిలో మేము చేయుచున్న SMC ప్రోగ్రాం నందు గల ఎర్త్ వర్క్స్ (మట్టి కట్టలు,చెరువు పూడికలాతీత, ఫారంపాండ్స్, చెరువులు మరమ్మతులు కొత్తవి నిర్మాణం వగైరా) పనుల మిషినరీతో మరియు స్టోన్ వర్క్స్ చేయుటకు అనుభవం, మిషనరీ గల కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్ కోరడమైనది. ఇతర వివరములకు మైరాడా ప్రాజెక్ట్ ఆఫీస్ భద్రాచలం నందు సంప్రదించగలరు. సెల్ :9493979105

టెండరు ప్రారంభ తేది : 04-11-2025
టెండరు ముగింపు తేదీ : 08-11-2025 మ 12-30 గంటల వరకు
సీల్డ్ టెండర్లు తెరుచు తేదీ : 10-11-2025 ఉ 10-30
గమనిక: కొటేషన్, సీల్డ్ రిజిస్టర్ పోస్ట్ మరియు సంబంధిత కొరియర్ సర్వీసెస్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి. షరతులు వర్తిస్తాయి.
సం / ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, మైరాడా ప్రాజెక్ట్, భద్రాచలం, ధరణి సూపర్ మార్కెట్ ఎదురుగా, చర్ల రోడ్ భద్రాచలం 507111

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణిలో డిపిఓకు మర్మం శంకర్ వినతి**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :




భద్రాచల పట్టణంలో అక్రమంగా నిర్మించుకుంటున్న బహుళ అంతస్తుల బిల్డింగులు,గ్రామపంచాయతీ స్థలాలు ఆక్రమణ చేసి రహదారులు నిర్మించుకుంటున్న ఫుట్ పాత్ ల ఆక్రమణలు భద్రాచలం గ్రామపంచాయతీ ఈవోకు కనిపించడం లేదని భద్రాచలం ఆటో జేఏసీ అధ్యక్షులు ఆదివాసి నాయకులు మర్మం శంకర్ సోమవారం ప్రకటన ద్వారా మండిపడ్డారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి అనూషను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో అండతో అక్రమ నిర్మాణాలు, ఫుట్ పాత్ ల ఆక్రమణ పెరిగిపోతున్నాయని దుయ్యబట్టారు. భద్రాచలం గ్రామపంచాయతీ ప్రజా సమాచార హక్కును అవమానం పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని, తన గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తు బిల్లింగ్ తనకు కనిపించలేదని ఎద్దేవా చేశారు. అసలు భద్రాచలంలో బహుళ అంతస్తులు లేవని, ఎక్కడ ఫుట్ పాత్ ఆక్రమించుకోలేదని అద్దెలకు ఇచ్చుకున్న అమ్ముకున్న వారికి మద్దతుగా గ్రామపంచాయతీ ఈఓ నే ఉండడం బాధాకరమని ఆరోపించారు. భద్రాచలంలో నాలుగు అంతస్తులు భవనం ఎక్కడ నిర్మించలేదని తప్పుడు సమాచార ం ఇస్తున్నారని,భద్రాచలంలో సుమారు 70 నుంచి 90 మధ్యలో అక్రమ కట్టడాలు ఉన్నప్పటికీ,వీటి పైన చర్యలు తీసుకోకపోవడం గిరిజన చట్టాలను తుంగలో తొక్కడమేనని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కావున గ్రామపంచాయతీ ఈ ఓ పై, బాధ్యులైన అధికారులపై విచారణ చేసి ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సంఘాలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## పుష్కరాల కోసం పర్ణశాలలో పనులు చేపట్టాలి

**- కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో మాజీ సర్పంచ్ వినతిపత్రం**

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలకు దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద భక్తుల సౌకర్యార్ధం తగిన జాగ్రత్తలు, అభివృద్ధి పనులు చేపట్టాలని పర్ణశాల మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి వద్ద ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. 2003వ సంవత్సరంలో జరిగిన గోదావరి పుష్కరాలలో పర్ణశాల సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించిన తనకు పుష్కరాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వినతి పత్రంలో పేర్కొన్నారు. రానున్న పుష్కరాలలో భక్తుల రద్దీ అంచనాలకు మించి ఉంటుందాని, రద్దీని నివారించుటకు పర్ణశాల దేవాలయం చుట్టు ఉన్న భూములను రైతులకు కౌలు చెల్లించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, సీతానగరం గ్రామం నుండి సీతా వాగు మీదుగా రహదారిని పునరుద్దరించి, సీతావాగుపై తాత్కాలిక వంతెన నిర్మించాలని, భద్రాచలం నుండి వాజేడు వరకు నాలుగు లైన్ల రహదారిని చేపట్టాలని, గోదావరి నది తీరాన కిలోమీటర్ వరకు స్థానాల రేవును పైపు లైను ద్వారా నిర్మించి భక్తులకు నీటి సౌకర్యం కల్పించాలని, పర్ణశాలకు సమీపంలో తాత్కలిక మరుగుదొడ్లు నిర్మించాలని, మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం అందించాలని, స్వచ్ఛంద సేవ సంస్థలు యువత యువతి సేవలను వినియోగించుకోవడానికి వారికి శిక్షణ ఇచ్చి డ్రస్ కోడ్ ఉండేలా చర్యలు చేపట్టాలని, తిను బండారాలపై నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలని, దేవాలయంలో భక్తులకు స్వామివారి దర్శన విషయంలో తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్ల సంఖ్య పెంచాలని, సీతావాగు వద్ద నారచీరాల ప్రదేశానికి భక్తులు వెళ్లి తిరిగి వచ్చేలా రెండు వైపుల రహదారిని నిర్మాణాన్ని చేపట్టాలని, గజ ఈతగాలకు శిక్షణ ఇచ్చి వారికి సంఖ్యను పెంచాలని, చీరుదుకాణదారుల జీవనోపాధి కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని, కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన వినతిపత్రంలో పర్ణశాల మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు పేర్కొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో గల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో సోమవారం అమరవీరులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు కెచ్చెల రంగారెడ్డి సంతాపం తెలిపారు. 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి,భక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు. ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు ,కార్మిక , యువజన పరిష్కారం కాలేదన పేదరికం దేశంలో తాండవిస్తుందని ధరల పెరుగుతున్నాయని,నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు.విద్య, వైద్యం, సాగు రంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ వారు చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని పోరాడాలని ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అందుకోసం మన విప్లవ వీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు పోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు మీ ఆశయాన్ని సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకురాలు కేచేల కల్పన అధ్యక్ష వహించారు.ఈ సభలో డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి ,కుమారి, కృష్ణవేణి, షకీరా, నసీమా ,పిరుదోజు,శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కు బీసీ ఐక్యవేదిక నాయకుల వినతి

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :

రాష్ట్ర బీసీ సాధన సమితి పిలుపులో భాగంగా సోమవారం భద్రాచలంలో బిసి ఎస్సీ ఎస్టీ సోమవారం సంఘముల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాలు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు, ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శి మేకల మల్లు బాబు యాదవ్,సహాకోశాధికారి కోపనాతి శాంతారావు, పద్మశాలి సంగంఅధ్యక్షులు అను మల్ల గంగాధర్, గాళ్ల తెలకుల సంఘం అధ్యక్షులుకొమ్మనాపల్లి ఆదినారాయణ,దేవాంగుల సంఘం అధ్యక్షులు ఏకుల రామచంద్ర రావు, ఎస్సీ సంఘం నుండి ముద్దా పిచ్చయ్య, కోటా కిషోర్, బో క్క రాంబాబు, దాసరి శేఖర్,ఆదివాసి సంఘం నుంచి రవ్వ భద్రమ్మ,పూ నే మ్ ప్రదీప్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాధ బాధితులకు ఆర్ధిక సాయం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధి లోని పైడిగూడెం గ్రామంలో ఇటీవల అగ్నిమాప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కణితి సమ్మయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎండీ జానిపాషా, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీల ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు, రూ. 3 వేల ఆర్థికసాయం చేశారు.అగ్నిప్రమాదం లో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ గృహం మంజూరుచేయలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తంతరపల్లి వెంకటేశ్వరావు, వాగే కృష్ణ,జిలకర గంగరాజు, కణితి తులాసమ్మ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






## ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ పోస్టులకై దరఖాస్తుల ఆహ్వానం

ఐటీడీఏ పీవో బి. రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త :



తెలంగాణ గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలల్లో ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ పోస్టులు (పొరుగు సేవలు) ల నియమాక భర్తీకి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితను ఖమ్మం రీజియన్ కార్యాలయం మరియు ఐటీడీఏ ఆర్సిఓ గురుకులం కార్యాలయంలో అందుబాటులో కలదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202324 విద్యా సంవత్సరము నకు ఖమ్మం రీజియన్ లో గల గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలలో ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ పోస్టులు (పొరుగు సేవలు) ల ఖాళీల నియామకం కొరకు ది.25092023 నుండి ది.05102023 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించటం జరిగినదనీ, వాటి సంబందిత తాత్కాలిక మెరిట్ జాబితాను ది.04112025 నుండి ది.0611 2025 వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం. ఐటిడిఏ భద్రాచలం వద్ద నోటీస్ బోర్డులో ప్రదర్శితమై అందుబాటులో ఉండుననీ ఆయన అన్నారు. కావున ధరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లైతే ఆయా తేదీలలో ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యలయం వద్ద కార్యాలయ పనివేళలో మాత్రమే సమర్పించగలరనీ,ఇట్టి విషయాన్ని దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించగలరని కోరుచూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లులు, సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధులు కేటాయించాలి

ఎమ్మెల్యే డా.తెల్లంకు కొత్తూరు గ్రామస్తుల వినతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం కొత్తూరు గ్రామస్తులు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుని కలిసి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని, గ్రామంలో నూతన సీసీ రోడ్లులకు నిధులు కేటాయించాలని, పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇల్లులు మంజూరు ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభిస్తుందని, రెండో విడతలో కొత్తూరు గ్రామానికి ఎక్కువ ఇల్లులు మంజూరు చేయిస్తానని, సిసి రోడ్ల నిర్మాణాలకు అయ్యే ఖర్చు ఏ ఈతో ఎస్టిమేషన్ వేయించి, నిధులు కేటాయిస్తానని, త్వరలో కొత్తూరు గ్రామపంచాయతీలో పర్యటించి పలు సమస్యలు పై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని కొత్తూరు గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట. రమేష్, కొత్తూరు గ్రామస్తులు పాయం. వెంకటేశ్వర్లు, కట్టం. నాగరాజు, పిసోడి. ముత్తయ్య, పాయం. రాజారావు,కొమరం. రాజేష్, పాయం. బుల్లమ్మ, దీపలక్ష్మి,తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండలంలో కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరి లో అసలైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల కు మంజూరు చేశారని, వాటిపై సమగ్ర విచారణ చేసి నిజమైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓకు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామ ప్రజలు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కో కన్వీనర్ ఎండీ జానీ పాషా మాట్లాడుతూ.. నిజమైన లబ్ధిదారులకు తొలి విడతలో ఇల్లు మంజూరి అయినప్పటికీ వాటిని రాజకీయ వత్తిడితో మార్చి అనర్హులకు మంజూరు చేశారని వాటిని సమగ్ర విచారణ చేసి నిజమైన లబ్ధిదారులైన పేదలకు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పార్టీ లీగల్ అడ్వయిజర్ కొత్త మల్లేశ్వరావు, పార్టీ ప్రచారకమిటి అధ్యక్షులు దామెర్ల. శ్రీనివాస్,నాయకులు పాయం.వెంకటేశ్వర్లు, కట్టం. నాగరాజు ,కొమరం.రాజేష్, పిసోడి.పెంటయ్య, తాటి.దీపాలక్ష్మి, వీరితోపాటు కొత్తూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెనా వందేళ్ల ఉత్సావాలను జరపండి

- మండల, పట్టణ కేంద్రాల్లో సిపిఐ వందేళ్ల పైలాన్లు నిర్మించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా

చుంచుపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:

ప్రతి గ్రామంలో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా నిర్వహించి నవభారత నిర్మాణంలో సిపిఐ నిర్వహించిన పాత్ర, ప్రజాసంక్షేమంకోసం చేసిన సుదీర్ఘపోరాటాల చరిత్రను వివరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్, పెనగడప గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాసెంటర్లలో జరిగిన సమావేశాల్లో సాబీర్ పాషా ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రానికి పూర్వమే కాన్పూర్లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రంకోసం అలుపెరగని పోరాటాలు చేసిందని, స్వతంత్ర అనంతరం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, హక్కులపై పోరాడిందని, పాలకులకు పలుసూచనలు చేసిందన్నారు. అధికారంకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసే పార్టీ ఒక్క కమ్యూనిస్టు పార్టీనేనని, ప్రజలకు



నాటి నుంచి నేటివరకు అందిస్తున్న ఫలితంగానే భారతీయ రాజకీయ చరిత్రలో సుదీర్ఘంగా మనగలిగిన పార్టీగా సిపిఐ ఉందన్నారు. ఈ ఏడాది 26న వందేళ్ళ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి లక్షమందిని తరలించే లక్ష్యంతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సావాల జయప్రదానికి అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరాస్వామి, మండల నాయకులు నీడలా సుధాకర్, వెంకన్న, పుల్లయ్య, కట్టా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం

- ఈనెల 6న అన్ని మైన్స్, డిపార్టెంట్స్ వద్ద నిరసనలు
- విలేఖరుల సమావేశంలో మిరియాల రంగయ్యా

కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:

పెండింగ్లో చాలాకాలంగా ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలని అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా అన్నారు. సోమవారం ఉదయం శేషగిరిభవన్ లో గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ... మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుంది అని మండిపడ్డారు. రీజియన్ లో ఉన్న వికే కోల్ మైన్ లో సింగరేణి కార్మికులచే తియ్యాలి అని తెలిపారు, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని మరియు సిఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ 6న అన్ని మైన్స్ , డిపార్మెంట్స్ వద్ద నిరసన కార్యక్రమాలు, 8న జీఎం కార్యాలయాల వద్ద భారీ ధర్నాలు కార్యక్రమాలు విజయవంతం చెయ్యాలని కార్మికులను కోరారు, అదేవిధంగా



సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 200వందల గజలస్థలం తో పాటు 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు, డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగులు కల్పించాలని, మరియు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మాస్టర్లు చెయ్యాలని నిబంధన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన దగ్గరనుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కారించం అని రానున్నరోజుల్లో కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కావున కార్మికులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, హుమాయూన్, లక్ష్మీనారాయణ, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థుల కోసమే...

- కేవలం రూ.99కే ఆన్లైన్ కోచింగ్
- ఐ కేర్ స్టడీస్ సీఈఓ రాము రాథోడ్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త:

ఐ కేర్ స్టడీస్ ఐఎఎస్ అకాడమీ ఆధ్వర్యంలో కేవలం 99 రూపాయలకే స్కూల్ పిల్లలకు ఐఎఎస్ ఐపీఎస్ లో కోచింగ్ ఇస్తున్నారు. ఆరో తరగతి నుండి పిల్లలకు ఐఎఎస్ ఐపీఎస్ లాంటి పరీక్షలకు సిద్ధం అవ్వడానికి ఎంసెట్ ఫౌండేషన్ క్లాసెస్ నిర్వహిస్తోంది దీనికోసం ఐ కేర్ స్టడీస్ యాప్ లో సి బి ఎస్ సి స్టేట్ సిలబస్ ఉన్నాయి ఇది కేవలం 99 రూపాయలకే ఐదు సంవత్సరాల వ్యాలిడిటీతో పిల్లలకు వీటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కోర్సులో వాళ్ల తరగతికి తగ్గట్టుగా మాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులు వివరిస్తారు. ఈ కోర్స్ వల్ల పిల్లలు తమ అకాడమిక్ చదువుతోపాటు ఐఎఎస్, ఐపీఎస్ కి సంసిద్ధమవుతారు. ఎటువంటి ట్యూషన్ అవసరం లేకుండా తరగతి గదిలో చురుకుగా సమాధానం ఇస్తారని ఐ కేర్ స్టడీస్ సీఈఓ రాము రాథోడ్ వెల్లడించారు. ఈ కోర్స్ బయట మార్కెట్లో రూ. 25000 ఉంటుందని ఇక పేద గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని కేవలం ఇస్తున్నామని చెప్పారు. వివరాలకు:9494984188 లేదా 9553901860 కాల్ చేయాలి అని కోరుకోవడం జరిగింది.

## వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక...

- విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి..
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:






వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు (ఎంబిబిఎస్) వైద్య వృత్తిలో అడుగుపెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలి అని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిటెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది , విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మెరుగైన సేవలతోనే వ్యాపారాభివృద్ధి...

- వ్యాపారరంగానికి కొత్తగూడెం కేంద్రంగా మారుతోంది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:



వినియోగదారులకు మెరుగైన, నమ్మకమైన సేవలు అందించడం ద్వారానే వ్యాపారాభివృద్ధి సాధ్యమవుతుందని, వ్యాపారులు ఆ దిశగా సేవలందించి వినియోగదారులను పెంచుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జేపీ గోయల్ ఫిల్లింగ్ స్టేషన్, హెచ్ పి బంకును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, చుంచుపల్లి, పాల్వంచ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడానికి అనుకూలమైన పట్టణాలని, ఇప్పటికే పెద్ద వ్యాపార సంస్థలు స్థాపించబడ్డాయని, మరిన్ని సంస్థలు ముందుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బ్యాంకు ఏర్పాటుచేసిన నిర్వాహకులు మహావీర్ అగ్రవాల్, మనీష్ కుమార్ అగ్రవాల్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజనల్ పోలీసు అధికారు రహమాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, నవంబర్ 3 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, ఈనెల 15 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో ఎంఎ యాక్ట్ కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, టెలిఫోన్ కేసులు పరిష్కారంపై దృష్టి సారించి పెండింగ్ కేసుల పరిష్కారం లక్ష్యంగా ఈ అదాలత్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషిచేయాలని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులను కోరారు.

## జిల్లా సైక్లింగ్ క్రీడాకారునకు రాష్ట్రస్థాయి పోటీలలో కాంస్య పథకం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త:



నవంబరు ఒకటి, రెండవ తేదీ చౌటుప్పల్ హైదరాబాద్ లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో మాస్టర్స్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బండారి నాగేశ్వరరావు కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా క్రీడల అధికారి ఎం పరంధరామ రెడ్డి, జిల్లా

## అన్ని పాఠశాలలలో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలి..

**- అదనపు కలెక్టర్ విద్యా చందన**

పాల్వంచ రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త:





పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరగవాగు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యానంబైలు లను అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ) విద్యా చందన సందర్శించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కరకవాగు పాఠశాలలో 110 మంది విద్యార్థులకు గాను, ఎఫ్ఆర్ఎస్ లో 69 మంది మాత్రమే హాజరయ్యారని, విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా 100 శాతం ఉండేలా చూడాలని,ఎంఎంబి లో మంజురైన టాయిలెట్స్ నిర్వహణ గ్రాంట్ తో వెంటనే వినియోగంలోకి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. స్పెషల్ కాంపెయిన్ లో భాగంగా గదులలో ఉన్న స్క్రాప్ ను వెంటనే మున్సిపాలిటీ వారి ద్వారా పాఠశాల నుంచి తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, తరగతి గదులను వినియోగంలోకి తేవాలన్నారు. అదేవిధంగా ప్రయోగశాల విద్యార్థులకు అందుబాటులో, వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డి ఎక్కువగా పెరిగి ఉన్నందున, స్థానిక మున్సిపాలిటీ వారిచే, సానిటరి వర్కర్స్ చే శుభ్రం చేయించాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ను రెగ్యులర్ గా వినియోగిస్తూ ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీకి సంబంధించిన పాఠ్య అంశాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి, వారు వినియోగించేలా చూడాలన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల యానంబైలును సందర్శించి, పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న రెండు గదులను వెంటనే తొలగించేటట్లు ప్రపోసల్ సమర్పించాలని, వంట వారు శిథిలమైన గదిలో ఉండకుండా, మరొక చోట వంట చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను డైనింగ్ హాల్లో జరిగే విధంగా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్డు కొరకు మంజూరైన గ్రాంట్ వివరాలు, పనులు ఆగిన కారణాలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలన్నారు. పాఠశాల ఆవరణలో వినియోగంలో లేని మరుగుదొడ్లు 4 వరకు ఉన్నాయని, వాటిని వెంటనే వినియోగం లోకి తెచ్చుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. యానంబైలు, ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరు అవడం తో, ఇద్దరు ఉపాధ్యాయులకి ఒకే రోజు సెలవుని ఏ విధంగా మంజూరు చేశారో, సంబంధిత వివరాలను జిల్లా కార్యాలయానికి పంపాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సూచించిన సాధారణ మొక్కలు, ఔషధ మొక్కలు ప్రతీ పాఠశాలలో ఖచ్చితంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు . ఈ సందర్శనలో పాల్వంచ ఎంపీడీవో, భాస్కర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎస్.కె. సైదులు, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ కుమార్, పుల్లారావు, ఏపిఓ రంగా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ జెన్కో నూతన అధ్యక్షుడిగా వై.వెంకటేశ్వర్లు

పాల్వంచ టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త:



డిప్లమా ఇంజనీరింగ్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు గా వై. వెంకటేశ్వర్లు ఏడీఈ రిటైర్డ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట వేదికగా జరిగిన కార్యక్రమంలో ఏ ఎన్నికై ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీరింగ్ అసోసియేషన్ వారు నన్ను రెండవసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నాకు మరింత బాధ్యతను ఇచ్చినట్లుగా భావిస్తూ అసోసియేషన్లో ప్రతి ఒక్క సభ్యుని సమస్యల పట్ల చిత్తశుద్ధితో సేవలందిస్తానని యాదగిరిగుట్ట నరసింహస్వామి సాక్షి గా తెలియజేస్తున్నాను. ఈ మేరకు సోమవారం నూతన కమిటీని పరిచయం చేస్తూ జనరల్ సెక్రెటరీ ఎస్ సీతారామరెడ్డి ఏడిఈ కేటీపీఎస్ 5 ,6 దశ, వైస్ ప్రెసిడెంట్ ఏ నాగేశ్వరరావు ఏడిఈ బి టి పి ఎస్, ట్రెజరర్ ఎస్ఎస్ చంద్రరావు కేటీపీఎస్ 5, 6 దశ మరియు జాయింట్ సెక్రెటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ , సెంట్రల్ బాడీలను కూడా ఎన్నుకోవడం జరిగినది.



## జిల్లా పరిషత్ విద్యార్థుల నీటి గోస తీర్చిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి నరేందర్ రాజు

**- వార్త పత్రికల్లో వస్తున్న వరుస కథనాలకు చలించిన నంందర్ రాజు**

**- ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**- పాఠశాలలో ఫిజికల్ సైన్స్ చెప్తున్న ఉపాధ్యాయురాలి సోదరుడు**

**చండ్రుగొండ ప్రభాతవార్త:** చండ్రుగొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కొన్ని నెలలుగా తాగేందుకు నీళ్లు లేక అల్లాడిపోతున్న విద్యార్థులు.. అని పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి రూ 50 వేలకు రూపాయలు పైగా వెచ్చించి పాఠశాలలో మరమ్మత్తులు గురైన ఆర్ఓ. వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించి విద్యార్థుల నీటి కష్టాలను తీర్చి అందరి మన్ననలను అందుకున్నారు. వివరాల్లోకి వెళితే చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పాఠశాలలో విద్యార్థులు తాగేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురవటంతో ఆరు నెలలుగా విద్యార్థులు తాగేందుకు నీరు లేక అల్లాడిపోయారు. ఇదే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తీసుకెళ్లిన కూడా సమస్య పరిష్కారం కాకపోవడంతో పలు వార్త పత్రికల్లో వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు రాజశ్రీ సోదరుడు నరేందర్ రాజు, సాఫ్ట్ వేర్ ఉద్యోగి వైస్ ప్రెసిడెంట్ ఏఎస్ఐసి డిజైన్, మోస్చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఉద్యోగి వెంటనే స్పందించి వారి తండ్రి సత్యనారాయణ రాజు జ్ఞాపకార్థం గా పాఠశాలలో ఉన్న ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను రూ 50 వేలకు పైగా వెచ్చించి మరమ్మత్తులు చేయించి. సోమవారం విద్యార్థులకు వాటర్ ప్లాంట్ ను అందుబాటులోకి తెచ్చారు. దీంతో విద్యార్థులందరికీ నీటి కష్టాలు తీరాయి. దీంతో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, నరేందర్ రాజు ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నరేందర్ రాజు బావ సత్యనారాయణ రాజు, జడ్పీహెచ్ఎస్ తిరువూరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రాజశ్రీ, సత్యనారాయణ రాజు దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







## చండ్రుగొండ రోడ్ ఆటో యూనియన్ అధ్యక్షునిగా మల్కం వీరభద్రం

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 3 :



మండల కేంద్రంలోని చండ్రుగొండ క్రాస్ రోడ్డు ఆటో యూనియన్ అధ్యక్షునిగా అనంతారం గ్రామానికి చెందిన మలకం వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. యూనియన్ ఉపాధ్యక్షునిగా కొమ్మిగిరి కామేశ్వరరావు, సెక్రటరీగా పత్తిపాటి మోహన్, కోశాధికారిగా నేలాల అశోక్, సలహాదారులుగా తాటి అరుణ్ కుమార్, కాకటి నరసింహారావు, బాపట్ల పూర్ణచంద్రరావు, సామేలు, జమలయ్యలు ఎన్నికయ్యారు.

## ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి...

**- వైద్య కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం**

**కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని నిర్వహించడం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ర్యాగింగ్ యొక్క ప్రతికూల ప్రభావం , అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల కలిగే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎస్సై కె.సుమన్, షీ టీం ఎస్ఐ రమాదేవి ప్రసంగించారు.. ర్యాగింగ్ పట్ల సంస్థ యొక్క జీరోటాలరెన్స్ విధానాన్ని హైలైట్ చేశారు. ర్యాగింగ్ నిరోధక చట్టం మరియు చట్టాన్ని ఉల్లంఘించినందుకు శిక్షల గురించి విద్యార్థులకు సమాచారం అందించారు. గౌరవం, స్నేహపూర్వకత




సూత్రాలను నిలబెట్టడానికి, ర్యాగింగ్ యొక్క ఏవైనా సంఘటనలను అధికారులకు నివేదించడానికి విద్యార్థి ప్రతినిధులు ప్రమాణం చేశారు. ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని కొనసాగించడానికి మరియు పరస్పర గౌరవం అవగాహన సంస్కృతిని ప్రోత్స హించడానికి ప్రతిజ్ఞతో

## చేవెళ్ల బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందటం బాధాకరం



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఆర్టీసీ బస్సు టిప్పర్ లారీ ప్రమాదం పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి విస్మయం వ్యక్తం చేశారు. కర్నూల్ జిల్లా లో జరిగిన బస్సు ప్రమాదం మర్చక ముందే మరో తీవ్ర దుర్ఘటన జరిగి 19 కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిందన్నారు. వారికి మృతి కి సంతాపం తెలుపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతులు మృతి చెందడం చాలా బాధా

## ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి

**- ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు పెంచండి**

**- డిప్యూటీ డీఎంహెచ్వో డా.చందు నాయక్**




మధిర నవంబర్ 3 ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని వైద్యులను వైద్య సిబ్బందిని జిల్లా సహాయ వైద్యాధికారి డా.చందు నాయక్ కోరారు. సోమవారం పట్టణంలోని రైతు వేదిక నందు మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పల్లె దవాఖానాలు కు చెందిన వైద్యులు సిబ్బందితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో వైద్య శాఖ పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత వైద్య శాఖ పై ఉందని అన్నారు. ప్రత్యేకించి మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు విరివిగా జరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రతి అర్హత కలిగిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని సూచించారు. అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100 శాతం పూర్తి చేయాలని, పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని ఇకముందు ప్రతి పీహెచ్సీకి ఇచ్చిన టార్గెట్లను నూరు శాతం పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర పీపీ యూనిట్, మాటూరు పేట, బోనకల్, చింతకాని, ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల తో పాటుమధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.

## ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మధిర నవంబర్ 3 ప్రభాతవార్త :

మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు సోమవారం మెప్మా , డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో వరి ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మేరకు కొనుగోలు కేంద్రాలలో పారదర్శకమైన విధానం ద్వారా రైతుల నుండి పంటను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంటలను దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే చంద్రశేఖర్,తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఏ డి ఏ విజయ్ చంద్ర, ఏవో సాయి దీక్షిత్, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, ఏం సి వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణరెడ్డి,డైరెక్టర్ లు అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య, వేమిరెడ్డి అనురాధ, షన్ను, తూములూరి రాజా, బాలు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి, ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు,మెప్మా డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులకు మతిభ్రమించింది...

**- హత్య రాజకీయాలు చేసేది సిపిఎం...**

**- ప్రజల సంక్షేమం కోసం పనిచేసేది కాంగ్రెస్...**

**- భట్టి విక్రమార్కపై ఆరోపణలు సిపిఎం విజ్ఞతకే వదిలేస్తున్నాం..**

**- విలేకరుల సమావేశంలో పువ్వాళ దుర్గాప్రసాద్**



చింతకాని ప్రభాతవార్త నవంబర్ 3:

సిపిఎం నాయకులకు మతిభ్రమించి డిప్యూటీ సీఎం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది అన్నారు. స్పందించిన డిప్యూటీ సీఎం హత్య చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని తెలియజేశారు. హత్య రాజకీయాలు చేస్తున్నది ఎవరు గోకినపల్లి , తెల్దారుపల్లి గ్రామాల్లో జరిగిన ఘటనలే నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, పథకాలకు ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే జీర్ణించుకోలేక సిపిఎం కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాల ముద్ర వేయడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ ఆరోపించినట్లు కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు చేయదని కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాలు ఆరోపించిన గ్రామాల్లో భట్టి విక్రమార్కకు బ్రహ్మరథం పట్టి గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో అధిక మెజార్టీ వచ్చిందని తెలియజేశారు. పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని పోలీసు ఉన్నతాధికారులు త్వరలోనే హత్య మిస్టరీని ఛేదిస్తారని స్పష్టం చేశారు. సామినేని రామారావును హత్యగావించిన నిందితులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. సీనియర్ నాయకులు హత్య గావించబడినప్పుడు సమన్వయంతో ఉండాలి కానీ రాజకీయ ప్రాబల్యం కోసం ఇతర పార్టీలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీని ప్రశ్నించారు. అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హత్య రాజకీయాలను సహించడని సుస్పష్టం చేశారు. ఇప్పటికైనా సిపిఎం కాంగ్రెస్ పార్టీపై నిరాదరణమైన ఆరోపణలు, నిందారోపణలు, అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు పువ్వచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య మండల నాయకులు కొప్పుల గోవిందరావు కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్, బండెల నాగార్జున, చట్టు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ ఒర్సు వీరభద్రం, ఎస్.కె అబ్దుల్ మజీద్ పాషా, ఎస్కె కాసిం, దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

**- అజ్మీర్‌లో నయీమ్ ఖురేషి ప్రార్ధనలు**



కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త:

ఖమ్మంకు చెందిన ప్రముఖ వ్యాపారులు డాక్టర్ షేక్ ఖలీల్, డాక్టర్ షేక్ ఖాదర్, షేక్ వసీం ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గా లో ఆదివారం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధిగా రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో విరజిల్లాలని నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఖాజా గరీబ్ నవాజ్ దర్గా దర్శించుకోవడం సంతోష దయాకమని వెయ్యి మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేసిన ఖలీల్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో షైక్ రహ్మతుల్లాహి, రోహన్ పాల్గొన్నారు.




## శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి


**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**



**బోనకల్, ప్రభాతవార్త:** డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బోనకల్ మండలానికి ప్రత్యేక స్థానముందని అన్నారు. గోవిందాపురం(ఎల్), బ్రాహ్మణపల్లి, చిరునోముల, ముష్టికుంట్ల తదితర గ్రామాలలో ఎందరో కమ్యూనిస్టుల త్యాగాలతో సాయుధ పోరాటాన్ని నడిపించరన్నారు. అటువంటి ప్రాంతాల్లో ఒకటైన ముష్టికుంట్ల నాటి నేటి వరకు కమ్యూనిస్టులను ఆదరిస్తూనే ఉన్నదన్నారు. అమరులు బోళ్ల లక్ష్మయ్య, షేక్ మహమ్మద్ జాన్, బోయినపల్లి భిక్షాలు, బొడ్డుపల్లి అప్పన్న, బొడ్డుపల్లి వెంకయ్య, దొప్ప వెంకటేశ్వర్లు, దారగాని వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి నాగయ్య, ఆకెన వెంకటరాములు, పిల్లలమర్రి లక్ష్మీనారాయణ, జక్కా నాగభూషణం తదితరులు సిపిఐ అభ్యున్నతి కోసం అహర్నిశం కృషి చేశారన్నారు. గ్రామంలో 2013, 2025 లలో సిపిఐ మండల మహాసభ పెద్ద ఎత్తున్న జరపడానికి ముష్టికుంట్ల గ్రామం, ఆయా రాజకీయ పార్టీలు సిపిఐ గ్రామశాఖకు అండగా నిలిచిందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు పెద్ద ఎత్తున వామపక్ష కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ సంఘాలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ ముగింపు సభకు జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు 20 దేశాలపైగా ప్రతినిధులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు ఆకెన పవన్, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుడుయన్నం వెంకట్రావు మృతి

**- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**



మధిర నవంబర్ 3 ప్రభాతవార్త:

మధిర పట్టణం గెలుకుమాడు ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర సమరయోధుడు యన్నం వెంకట్రావు (78) సోమవారం మృతి చెందారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయన కుమారుడు ఎన్నం కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఉన్నారు. వెంకట్రావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు పిఏసిఎస్ చైర్మన్ కటికల సీతారామరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రమణ గుప్తా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, మొండితోక సుధాకర్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ, మల్లాది హనుమంతరావుబిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ రంగశెట్టి కోటేశ్వరరావు పట్టణానికి చెందిన అన్ని పార్టీల

# అర్బన్ పార్కులో మృత్యువాత గురైతున్న దుప్పులు...

**- రోడ్డు ప్రమాదానికి గురై ఒక దుప్పి, అనారోగ్యానికి గురైన మరో దుప్పి...**

**- అటవీఅధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్న ఆగని మృత్యువాత...**



స్పృహ దప్పి పడిపోయిన దుప్పిని చికిత్సకి తీసుకెళ్తున్న సిబ్బంది



బస్సు ఢీకొట్టంతో చనిపోయిన దుప్పి



**సత్తుపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణ నడిబొడ్డున అటవీశాఖ ఆధ్వర్యంలో 300 ఎకరాల విస్తీర్ణంలో వాకర్సు కు, ప్రజలకు, ఉపయోగ అర్థం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటుచేసిన నీలాద్రి అర్బన్ పార్కులో జీవిస్తున్న చుక్కల దుప్పులు రకరకాల కారణాలతో ప్రమాదాల కు గురై అంతరించిపోవడంతో జంతు ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి బస్సు ప్రమాదానికి గురై ఒక దుప్పి మృతి చెందగా, సోమవారం ఉదయం పార్కులో మరో దుప్పి పాముకాటు కు గురై సృహతప్పి పడిపోయింది అని వాకర్స్ అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన రేంజర్ స్నేహలత తన సిబ్బందితో హుటా హుటిన వెళ్లి పశువైద్యశా అధికారి శశిదీప్ తో చికిత్స చేపట్టారు. ఈ అర్బన్ పార్కు లో నాడు అటవీ శాఖ అధికారులు లెక్కల ప్రకారం 150 చుక్కల దుప్పులు జీవిస్తున్నట్లు చెప్పేవారు. అటవీ శాఖ అధికారులు వన్యప్రాణులని రక్షి ంచడానికి ఎన్ని చర్యలుతీసుకున్నప్పటికీ మృత్యువాత నుంచి కాపాడలేకపోతున్నారు అనేది జంతు ప్రేమికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. గత మూడు ఏళ్ల నుంచి ఈ పార్కులో జీవిస్తున్నటువంటి దుప్పులు వీధి కుక్కల బారిన పడటం, సింగరేణి బాంబు బ్లాస్టింగ్ల శబ్దాలకు బెదిరిపోయి రోడ్డు పైకి రావడం, వాహన ప్రమాదాలకు మరికొన్ని కుక్కల బారిన పడటం లాంటి సంఘటలనకు గురై మృతి చెందిన సంఘటన లు గతంలో ఉన్నాయి. ఓపెన్ కాస్ట్ గని వైపుగతంలో సుమారుఒక మూడు కిలోమీటర్ల మేర రక్షణ లేక ఓపెన్ గా ఉండటం వల్ల అటుగా దుప్పులు బయటికి వెళ్లి ఈ ప్రమాదాలకు గురయ్యాయని ప్రచారం జరిగేది. ఈ ఓపెన్ కాస్ట్ ఒకవైపు సింగరేణి సంస్థ నిధులతో ఇటీవల కాలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బందోబస్తు చేయడం జరిగింది.నాటి అధికారుల దుప్పుల లెక్క కి అవి నేడు ఈ అర్బన్ పార్క్ లో దాదాపు 100 చుక్కల దుప్పులు జీవిస్తున్నాయని నేటి అధికారులు లెక్క చెబుతున్నారు. అంటే ఈ మూడు ఏళ్ల కాలంలో నాటి అధికారులు లెక్కకి నేటి అధికారుల లెక్కకి దాదాపు 50 చుక్కల దుప్పులు అంతరించి పోయాయి అనేది అర్థమవుతుంది.

### - కోట్ల రూపాయలతో అర్బన్ పార్కు ఏర్పాటు....

పట్టణ నడిబొడ్డున 300 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీశాఖ అధికారులు, సింగరేణి, అటవీ శాఖలనిధు లు రెండు కోట్ల రూపాయలుతోఆహ్లాదకరమైన వాతావరణంలో పార్కులో నిర్మాణాలు చేపట్టారు. అడవుల్లో జీవించే చుక్కల దుప్పులు అడవులు అంతరించిపోవటంతో భవిష్యత్ తరాల వారికి, ఈ దుప్పులు ఆనవాళ్లకు కాను అర్బన్ పార్కులో చుక్కల దుప్పులు పెంచడానికి అటవీ శాఖ చర్యలు చేపట్టింది. పార్కులో వాచ్ టవర్, వాకర్స్ కు రోడ్లు, బోటు, రచ్చబండ, సిమెంట్ బెంచీలు, ఎంట్రన్స్ లో అర్బన్ పార్క్ ఆర్చి, రెండు వైపులా గదులు, సైకిల్ షెడ్డు ,బాత్రూం లు, బ్యాటరీ వాహనాలు రెండు, పది కిరాయికి సైకిళ్ళు , ఆర్ ఒప్లాంటు, టీ స్టాల్, గ్రంథాలయం ,గుడిసె,( పొగడ) రచ్చబండ ,పిల్లల ఆట వస్తువులు, తదితర ఎన్నో వాకర్స్ కు, పిల్లలకు ఆహ్లాదకరమైనవి సింగరేణి, అటవీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిధులు ఖర్చు చేసి నిర్మాణాలు చేపట్టారు.

### - అర్బన్ పార్క్ నుంచి దుప్పులు బయటికి వెళ్లే ఛాన్స్ లేదు: రేంజర్

అర్బన్ పార్క్ చుట్టూ బందోబస్తుగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని లోనున్న దుప్పులు బయటికి వెళ్ళటానికి ఛాన్స్ లేదని ఆదివారం బస్సు ప్రమాదంలో చనిపోయిన దుప్పి సింగరేణి వైపు ఉన్న అడవుల్లో నుంచి వచ్చిందని, సోమవారం స్పృహ తప్పి పడిపోయిన దుప్పిని డాక్టర్ చే వైద్యం చేస్తున్నామని రేంజర్ స్నేహలత సోమవారం ప్రభాతవార్తకు చెప్పారు. దుప్పి పాముకాటుకు గురైందని వాకర్స్ చెప్తుండగా, ఈదుప్పి అనారోగ్యం కారణంగా పడిపోయిందని రేంజర్ అంటున్నారు, ఏది అయింది పశువైద్యాధికారి వైద్యంలో తేలనుంది. జ్యోతి నిలయం డిగ్రీ కళాశాల పాలకేంద్రం వైపు గతంలో కట్టిన గోడ ఎత్తు తక్కువగా ఉందని ఇక్కడ మట్టి ఉండటంవల్ల ఆ మట్టిని జెసిబి లతో తొలగిస్తున్నామని సెక్షన్ ఆఫీసర్ అరుణ్ సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. దుప్పుల రక్షణ కోసం ప్రతిరోజు సిబ్బందితో పార్కులో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రేంజర్ స్నేహలత తెలిపారు.

# ఉత్సాహభరిత వాతావరణంలో "సాధన కళాశాల ఫ్రెషర్స్ డే"

**- విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి**

**- కళాశాల డైరెక్టర్ వేపూరి నరసింహారావు**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 3:**

మండల కేంద్రంలోని సాధన జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. కళాశాల అధ్యాపక బృందంతో పాటు కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫ్రెషర్స్ డే కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావును అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఫ్రెషర్స్ డే కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రస్తుత కళాశాల డైరెక్టర్ వేపూరి నరసింహారావు మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యా బోధనతోపాటు, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడమే ప్రధాన లక్ష ్యమని అన్నారు. విద్యార్థులు కూడా సత్ప్రవర్తనతో కలిసిమెలిసి ఉంటూ, ఉన్నత ఆశయంతో భవిష్యత్తు లక్ష్యాలను చేరుకునేందుకు శ్రమించాలని కోరారు. విద్యాభివృద్ధిలో ఇంటర్మీడియట్ విద్య కీలకమని, మంచి మార్కులు సాధిస్తే ఎంచుకున్న లక్ష్యానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. మంచి మార్కులు సాధించి విద్యార్థులు ప్రయోజకులు అయితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవడమే కాకుండా, విద్య నేర్పిన గురువులతోపాటు తల్లిదండ్రులకు తద్వారా కళాశాలకు కూడా మంచి పేరు తెచ్చి పెట్టిన వారవుతారని అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందాన్ని కూడా శాలువాలతో సత్కరించి ఫ్రెషర్స్ డే ను విద్యార్థులు ఆనందంగా





# అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న...

**- పేద విద్యార్థుల ఆకలి తీర్చడం మంచి నిర్ణయం...**

**- శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**- పాల్వంచ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం**

**- ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- త్వరలో విద్యార్థుల కోసం ప్రత్యేక యాప్**

**- ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లా సురేష్ రెడ్డి..**





**పాల్వంచ టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త:**

అన్ని దానాలకన్నా... అన్నదానం మిన్న అని, పేదల ఆకలి తీర్చడం మంచి ఉద్దేశం అని, సమాజంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారే ఎక్కువ మంది ఉంటారని తెలిపారు. వారికి మంచి పోషకాహారం లభించడం ఆరోగ్యానికి, విద్యకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు నల్లా సురేష్ రెడ్డిని, శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షి ంచారు.

### - ఈ కార్యక్రమం ఎంతో తృప్తినిచ్చింది..



ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ నల్లా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... తమ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు జేఈఈ, మెయిన్స్ వంటి పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ అందించడానికి ఒక ప్రత్యేకమైన యాప్‌ను కూడా క్రియేట్ చేస్తున్నామని వెల్లడించారు. ఫౌండేషన్ 250 మంది విద్యార్థులకు యూనిఫాం దుస్తులను అందించిందని తెలిపారు. విద్యా సంవత్సరంలో దాదాపు 450 మంది విద్యార్థులకు సంవత్సరాని మధ్యాహ్న భోజనం అందించబడుతుంది. కళాశాల సిబ్బంది విద్యార్థుల దుస్థితిని ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత ఈ చొరవ ప్రారంభించబడింది. విద్యార్థులు ఆరోగ్యకరమైన భోజనం కొనుగోలు చేయలేకపోవడంతో జంక్ ఫుడ్‌ను స్నాక్స్‌గా తింటున్నారు లేదా ఒక గ్లాసు నీరు మాత్రమే తాగుతున్నారు. అందువల్ల విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనం అందించాలని నిర్ణయించారు, ఎందుకంటే విద్యార్థుల పెరుగుదలకు ఆరోగ్యకరమైన భోజనం ముఖ్యం మరియు ఈ కార్యక్రమం తదుపరి విద్యా సంవత్సరంలో కూడా కొనసాగుతుందని సురేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకర్, శ్యామల గోపాలం ట్రస్ట్ సభ్యులు రామకృష్ణారెడ్డి, పివీ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపిదే విజయం

**- రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు**





**ఖమ్మం నవంబర్ 3, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయమని పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం నుండి పోటీ చేసిన తాండ్ర వినోద్ రావుఅన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలోని కొంత ప్రాంతానికి తాండ్ర వినోద్ రావుకి ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడం జరిగినది. బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయాన్ని కాంక్షి స్తూ తాండ్ర వినోద రావు ఎన్నికల ప్రచారాన్ని ప్రతి బూతులో, ప్రతి గడపకు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచి వాటిని ప్రజలకు వినియోగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విఫలమయ్యాడని ఈ సందర్భంగా విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపిస్తున్నారని, కేంద్రం నుండి అనేక వందల కోట్ల రూపాయలు విడుదల చేయిస్తున్న ఇక్కడి రేవంత్ సర్కార్ వాటిని వినియోగించడం లో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. 11వ తారీఖున జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి పట్టం కట్టాలని వారు ప్రజలను కోరారు.




## నైపుణ్యమే భవిష్యత్తు..

**- వివేకానంద ఇన్స్టిట్యూట్‌లో కొత్త టైలరింగ్ బ్యాచ్ ప్రారంభం**



**ఖమ్మం కల్చరల్ నవంబర్ 3 ప్రభాతవార్త:** నిరుద్యోగ మహిళలకు ఉపాధి మార్గం చూపించే దిశగా వివేకానంద ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యూమన్ ఎక్స లెన్స్ (విహే) , ఖమ్మంలో కొత్త టైలరింగ్ నైపుణ్య శిక్షణ బ్యాచ్ ప్రారంభమైంది . ఫౌండర్ డైరెక్టర్ దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో, సెక్రటరీ గన్నవరపు చంద్రశేఖర్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ శిక్షణలో 25 మంది మహిళలు పాల్గొంటున్నారు . 45 రోజులపాటు సాగే ఈ కోర్సు లో ఆధునిక టైలరింగ్ పద్ధతులు , కుట్టు నైపుణ్యాలు , దుస్తుల డిజైన్ పద్ధతులు , స్వయం ఉపాధి అవకాశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించ బడుతుంది . ఈ శిక్షణ పూర్తిచేసిన మహిళలు స్వతంత్రంగా బొటిక్‌లు ప్రారంభించ గలరు లేదా గార్మెంట్స్ రంగంలో ఉద్యోగావకాశాలను పొందగలరు . సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ 2012లో ప్రారంభమైన విహే ఇప్పటి వరకు 15 వేలు పైచిలుకు యువతకు నైపుణ్య శిక్షణ అందించి , అనేక రంగాల్లో ఉపాధి కల్పించింది. నైపుణ్య శిక్షణ ఉద్యోగానికి మాత్రమే కాకుండా , స్వయం ఉపాధి కోసం కూడా జీవనాధారంగా మార గలదు . కాబట్టి యువత , మహిళలు ఇలాంటి కోర్సు లను సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టి. రామిరెడ్డి , చైతన్య కోషోర్ , బన్సీ లాల్ , అశోక్ , శిక్షణ నిర్వాహకురాలు ఉపేంద్రమ్మ మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు .

## పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

**- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 3 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, పేద విద్యార్థుల భవిష్యత్తు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందని, అయినా ప్రభుత్వం మాత్రం నిశ్చలంగా ఉంద," అని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం విద్యాసంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపి, బకాయిలు విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని నెల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- రఘునాథపాలెం ఎమ్మార్వోకు గౌడ సంఘం నేతలు వినతి**



**రఘునాథపాలెం నవంబర్ 3 ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని బిసి సాధన సమితి నాయకులు ఆధ్వర్యంలో.. మాజీ జస్టిస్ ఈశ్వరయ్య , మాజీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా " విశారదన్ మహారాజ్ ,బాలరాజు గౌడ్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం ఎమ్మార్వో కు బిసి గౌడ సంఘం నేతలు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు పెద్ద ఎత్తున రాష్ట్ర రోకోలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు. తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు పొదకంటి రాంబాబు, బండి నాగేశ్వరరావు గౌడ్, లింగన బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ ,దావా ముత్యాలరావు గుణగంటి రామారావు ,నరేష్ ముదిరాజ్ సంగమేశ్వర రావు సోమరాజు కత్తి నెహ్రూ పోరాటాలు నిర్వహించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో బిల్లును పాస్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతులను ఆదుకోండి: దొండపాటి

**ఖమ్మం అర్బన్, నవంబర్ 3(ప్రభాతవార్త):**



తుఫానుకు పంటలు కోల్పోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి రైతు సంఘం తరఫున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మొంత తుఫానులు రావటం వల్ల పెసర పత్తి వరి పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పండిన పెసర పంట మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం చేతులు వెత్తేయటం రైతులు దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి న పరిస్థితి ఏర్పడదని, పత్తి పంటను సకాలంలో రైతులు దగ్గర సీసీఐ కొనుగోలు చేయటంలో నిరక్ష ్యం చేయడం వల్ల సిసిఐ కొనుగోలు దళారీలు పాలు అయిందని ఆరోపించారు. సీడు, మొక్కజొన్న ఆడ మగ మొక్కజొన్న నకిలీ విత్తనాలు రైతులకు సరఫరా చేస్తూ కొన్ని కంపెనీలు ఏజెంట్ ద్వారా రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వాలు రైతులకు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో ప్రత్యేకమైన విధానంతో నకిలీ విత్తనాలతో రైతు నష్టపోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పంటల బీమా పథకం ఏర్పాటు చేసి రైతులకు పంట నష్టపరిహారం బీమా ద్వారా అందే విధంగా ప్రభుత్వం బీమా పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు రమేష్, ప్రసాద్, రవివెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

**- అక్టోబర్ నెలలో 466 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు**

**- ఖమ్మం ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ**




**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** సీపీ ఖమ్మం సునీల్ దత్ ఉత్తర్వుల మేరకు, ఏసీపీ ట్రాఫిక్ పర్యవేక్షణ లో ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ, అర్ ఐ నాయిడు ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం వేరు వేరు ప్రదేశాలలో ( ముస్తఫానగర్, కాలవొడ్డు, ఖానాపురం) స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. శని, ఆదివారం కలిపి 61 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, అక్టోబర్ నెలలో మొత్తం 466 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని. 128 రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ మోడీఫైడ్ సైలెన్సర్స్ మార్చడం జరిగింది. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడపరాదని, వాహనాలకి నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపరాదని హెచ్చరించారు.

## నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**




**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ... లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమదేవి, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అరాచకాలు కాదు అభివృద్ధి చేయండి

**- టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి దుర్మార్గం**

**- తక్షణమే దుండగులను అరెస్టు చేయాలి**



**అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 03:**

అభివృద్ధిలో పోటీ పడాలి కానీ అరాచకాలు చేసి కాదని పినపాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత రేగా కాంతారావు ను విమర్శించటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆదివాసీ మాజీ ప్రజాప్రతినిధులు అశ్వాపురం మండలం ఎస్టి విభాగం గౌరవాధ్యక్షులు బొర్రా శ్రీను అన్నారు. సోమవారం వారు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులు తెచ్చి పినపాక నియోజక వర్గాన్ని మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అభివృద్ధి పథంలో నిలిపారని,ఎన్నో ఏళ్లుగా పరిష్కరించని పనులు మా ఏజెన్సీ ప్రాంతాల్లో పరిష్కరించారని పోడు భూములకు పట్టాలు, ఇంకా అనేకమైన ఎన్నో సంవత్సరాలు గా తీరని కోరిక అయినటువంటి ఇసుక వాగు, లోతు వాగు లాంటి బ్రిడ్జిలు, బీటి రోడ్లు కోట్ల రూపాయల నిధులు తీసుకొని వచ్చి గిరిజనుల గోస తీర్చారని అటువంటి అభివృద్ధి ప్రదాత రేగా కాంతారావు పై విమర్శలు చేయటం సూర్యుడు పై ఉమ్మివేసినట్టే ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై చేసిన దాడిలో పాల్గొన్న కొంతమంది అసెంబ్లీ ఎలక్షన్లకు ముందు కూడా వారందరూ బిఆర్ఎస్ పార్టీలో ఉన్నవారు అని ఆరోజు కూడా అక్కడ బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఉందని, ఆరోజు వారందరికీ ఎలా మంచిదయింది,ఈరోజు ఎలా చెడ్డది అయింది అనేది కూడా ఆలోచించుకోవాలని హితవు పలికారు.మీరు చేసిన పనులు తిన్నంటివాసాలు లెక్కపెట్టినట్లే ఉందని విమర్శించారు. మీరు తగలబెట్టిన జెండాలు గతంలో మీ భుజాల మీద వేసుకుని మీరు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారన్న విషయం గుర్తు పెట్టుకోవాలని తెలిపారు.ఇప్పటికైనా అరాచకాలు పక్కన పెట్టి అభివృద్ధిలో పోటీ పడాలని వారు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై చేసిన దాడి చాలా దుర్మార్గమని తక్షణమే దుండగులను అరెస్టు చేయాలని అధికారులను వారు కోరారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెన శ్రీను. ఎలకలగూడెం సర్పంచ్ కల్లేటి నరసింహారావు,నాయకులు కొండ్రు రవి, తాటి బద్రి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**- నియోజవర్గ అభివృద్ధిలో రాజీపడను**

**- రాష్ట్ర స్థాయి క్రీడా ఏర్పాట్ల పరిశీలన**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 3:**

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని,కార్యకర్తలు పార్టీ అండగా ఉంటే చాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలో సోమవారం పర్యటించిన అయన గోపాలరావుపేట,తోగూడెం గ్రామాల నుంచి 60 కుటుంబాలు స్థానిక కాంగ్రెస్ నాయకులు అచ్చా నవీన్,డొంకెన సాంబశివరావుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనతో అర్హులందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో నాయకులు పేదలను కొట్టి పెద్దలకు దోచి పెట్టడం వల్లే ప్రజలు బిఆర్ఎస్ పార్టీను చీదరించుకున్నారన్నారు. రాష్ట్రం లో ఏ ఎన్నికలు వచ్చినా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన వెంటే ప్రజలు ఉంటారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అహంకారం,అసహనంతో కాంగ్రెస్ పార్టీ మీద అక్కసును వెళ్ళాకక్కి ఫలితంగా ప్రజాధరణ కోల్పోయారన్నారు. కార్యకర్తకు అందుబాటులో ఉండటమే కాకుండా నియోజవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న అండర్ 17 క్రీడా ఏర్పాట్లను అయన పరిశీలించారు. నియోజకవర్గంలో మొదటిసారి రాష్ట్రస్థాయి క్రీడలు జరగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి,అచ్చా నవీన్, డొంకెన సాంబశివరావు, మల్లేశ్,కొండేరు సంపత్, బండారు సాంబ,సతీష్ చారీ,కొంపెల్లి నాగేశ్వరరావు, అంకతి సిద్దయ్య, రామకృష్ణ,జంపయ్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అరాచకాలకు అడ్డు లేకుండా పోయింది..

**- రామారావు హత్య పక్క దారి పట్టించే కుట్ర జరుగుతుంది..**

**- మధిర నియోజకవర్గంలోనే హత్యలు ఎందుకు జరుగుతున్నాయి..**

**- డిప్యూటీ సిఎం భట్టి సమాధానం చెప్పాలి..**

**- హత్య జరిగి మూడు రోజులైన నిందితులను ఎందుకు పట్టుకోలేదు..**

**- విలేకరుల సమావేశంలో సండ్ర, కమల్ రాజ్ ఆగ్రహం..**



**చింతకాని ప్రభాతవార్త నవంబర్ 3 :**

సిపిఎం సీనియర్ నేత,మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య చాలా దారుణమని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఖండించారు సోమవారం రామారావు కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల ఆరాచకాలు పెరిగిపోయాయని,ఎవరి అండతో హత్యలు జరుగుతున్నాయని ప్రశ్నించారు హత్య రాజకీయాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు సామినేని రామారావు హత్యను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని వారన్నారు. విచారణ పేరుతో రామారావు గారి కుటుంబాన్ని పోలీసులు వేధిస్తున్నారని అది సరైంది కాదని వారు అన్నారు మధిర నియోజకవర్గంలో ప్రతిపక్షం లేకుండ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తుంది తీవ్ర విమర్శలు చేశారు పోలీసులు అధికార పార్టీ ఒత్తిడికి లొంగకుండ,నిష్పక్షపాతంగా విచారణ జరిపి కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ సమావేశంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, నాయకులు మాదినేని రమేష్, వత్సవాయి జానకి రామయ్య,బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామయ్య, సీపీఎం మండల కార్యదర్శి రచాబంటి రాము, నాయకుల కొల్లి బాబు,సామినేని అప్పారావు,వెంకటేశ్వర్లు, పానకాల రావు,వేముల నర్సయ్య, చావ హనుమంత్ రావు, కోపూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.






## అక్రమ కేసులకు భయపడేది లేదు

**అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 03 :**



మొండికుంట కాంగ్రెస్ భవన్లో స్థానిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ 1980లో కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి స్థల దాత పిల్లారిశెట్టి హరిబాబు కుటుంబ సభ్యులు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసి ఇందిరమ్మ భవనం నిర్మించుకున్నారని అదే కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుని రెండుసార్లు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకోగా 2019లో గెలిచిన రెండు నెలలకే మీరు పార్టీ మారడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఆస్తిని కూడా మారుస్తారా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా మీకు రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీ మూలలను మర్చిపోవద్దని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నిన్న అదివారం రోజున మణుగూరు లో జరిగినటువంటి పార్టీ కార్యాలయం సంఘటన లో మేము పాల్గొనకపోయినప్పటికీ మీరు ఇచ్చిన ఫిర్యాదు లో మా పేర్లు పెట్టడం తోనే మీ అబద్ధాలకు హద్దు లేదు అని తెలుస్తుంది. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న భయపడేది లేదని అన్నారు.కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కమటం నరేష్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ కందిమళ్ల రామిరెడ్డి, మాజీ సర్పంచ్ పులసాని రామిరెడ్డి,కొప్పుల శ్రీనివాసరెడ్డి, సురకంటి గంగారెడ్డి వీరారెడ్డి, సామకూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా ఇసుక సొసైటీ సమస్యలను పరిష్కారం చేయాలి

**- బైలాకు విరుద్ధంగా ఉన్న సభ్యులను తొలగించాలి**

**భద్రాచలం, ప్రభాతవార్త:** చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ లో చిర్రాజుల గిరిజన మహిళా సొసైటీ ఏర్పాటు చేసుకొని గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో ఆశగా ఇసుక ర్యాంపుని మొదలు పెట్టాలని సభ్యులు చూసినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు గిరిజన సొసైటీని మొత్తం వాళ్ళ చేతిలోకి తీసుకొని సొసైటీ సభ్యుల్ని మోసం చేస్తూ సంవత్సర కాలం నుండి ఇసుక ర్యాంపు ని నడవనీయకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కల్పన సాయన్న శివప్రశాంత్ సుక్కన్న అన్నారు. సోమవారం ఐటిఐ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు, ఇసుక సొసైటీ సభ్యులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చేనుపాడు ఇసుక ర్యాంపు అనేక సందర్భాల్లో వివాదాలకు గురవుతున్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు మండల డివిజన్ ఉన్నత అధికారులు ఏమి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని, సొసైటీని ఇసుక ర్యాంపు పనిలో ఉన్న గ్రామాలకు సంబంధించిన సభ్యుల్ని చేర్చి నూతన కమిటీ ఏర్పాటు చేసి ఇసుక ర్యాంపుని మొదలుపెట్టాలని అన్నారు.ధర్నా అనంతరం ఐ టి డి ఏ పిఓ కీ వినతిపత్రం అందజేశారు. పిఓ సానుకూలంగా స్పందిస్తూ...ఈ సమస్యని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులు కొంతమంది ప్రజాప్రతినిధులు ఇసుకరాంపు పట్ల ఇబ్బందులకు గురిచేస్తే రానున్న రోజుల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయన్న, చర్ల మండల కార్యదర్శి పాలెం చొక్కాయ్య, మండల కమిటీ సభ్యులు పాలెం నాగరాజు, పరిష్క రాజు కనితి రాజు కల్లూరు కృష్ణ ఇరప నాగేంద్ర ఎలగల రాజు ఇరువ సామ్రాజ్యం ఎలగల విజయలక్ష్మి ్ర వెలగల శాంతకుమారి వీరప్ప రాజేశ్వరి కాక పార్వతి సబ్కా వెంకటరమణ బొకే సత్యవతి కనితి సరిత తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ట్రై సైకిల్, విల్ చైర్

**ఇల్లందు అర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త:**



అర్హులైన వికలాంగులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణలత లెనిన్ సూచనలు చెందిన ముగ్గురు వికలాంగులకు వారికి అవసరమైన ట్రై సైకిల్ వీల్ చైర్ లను సోమవారం అందజేసినట్లు వికలాంగ సంఘం నాయకులు ఎండి ముజాహిద్దీన్ తెలిపారు. అధికారులు అందజేసినటువంటి ట్రై సైకిల్స్ ని తన ఆటోలో తీసుకుని వచ్చి బుర్ర అన్వేష్ కి వీల్ చేయరు తాటిలాలు కి అజ్మీర కైక కి ట్రై సైకిల్స్ ని అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి, కమిటీ సభ్యత్వానికి రాజీనామా: అజయ్

**గుండాల, నవంబర్ 3 ప్రభాతవార్త:**



సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ అజయ్ ఏలియస్ బికోజి పార్టీకి కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామం గుండాల, మండలం గుండాల ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం. నేను 2007 సంవత్సరం నుండి ఉమ్మడి సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో పార్టీ నిర్ణయించిన నిర్మాణానికి లోబడి ముకుందాపురం ఏరియాలో, ఇల్లందు మండలంలోని పోలారం ఏరియాలో పనిచేశానని అన్నారు. 2022 సంవత్సరంలో పార్టీ చీలిపోయిన తర్వాత సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ వైపు వచ్చారని. 2022 నుంచి వచ్చారని2023 వరకు పోలారం ఏరియాలోని, 2024 నుంచి గుండాల మండలంలోని పనిచేస్తూ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగా పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారని తెలిపారు. గత కొంతకాలంగా నా ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక సమస్యల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించలేక పోతున్నానని కావున పార్టీ సభ్యత్వానికి ,జిల్లా కమిటీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు. ఇంత కాలం పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమే

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**




సింగరేణి కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్ లలో యాజమాన్యంఅంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పేర్కొన్నారు . సోమవారం విఠల్ రావు భవన్లో ఏఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కె సారయ్య, నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో 2014 నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని, రాజకీయ జోక్యం తోనే కార్మికులకుసంబంధించిన ప్రకటనలు చేసేవారని ఆయన అన్నారు. 2023 లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిల్లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యూనియన్ పెట్టిన కార్మికుల సమస్యల్లో కొన్ని యాజమాన్యం పరిష్కరించినప్పటికినీ, అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. ముఖ్యంగా కార్మికుల సొంతింటి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి దానికి కమిటీ వేసి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. కోల్ ఇండియా మాదిరిగానే అలవెన్సుల పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తే యాజమాన్యం లాభాల్లో వాటా కోల్ ఇండియా లో లేదు ఇక్కడ ఇస్తున్నామని ఇవ్వకుండా దాటవేత ధోరణి ని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు, వెంటనే అలవెన్సుల పై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం సింగరేణిలో మెడికల్ బోర్డు సమస్య తీవ్రంగా ఉందని, తొమ్మిది నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. చాలా మంది అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికులు మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్నారని, మెడికల్ ఇన్వాలిడేషన్ ఐతే వారి పిల్లలకు ఉద్యోగాల పెట్టించేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా మెడికల్ ఫిట్ ఐన దాదాపు 300 పై చిలుకు డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు ఏండ్లు గడిచినా ఇంత వరకు ఇవ్వలేదని, ఇవ్వాలని అడుగుతె రాష్ట్ర ప్రభుత్వం తో ఇప్పిస్తామని అంటూ నాన్చివేత ధోరణి ని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు, వెంటనే వారికి నియామక పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని వికె కోల్ మైన్, జేకే ఎక్స్ టెన్షన్ ఓసి లను పర్మనెంట్ ఉద్యోగుల తోనే నడపాలని, అదేవిధంగా మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో డిస్మిస్ ఐన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలని, డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్ ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పై డిమాండ్ ల సాధన కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల ఆరు న అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో మెమోరాండాలునిరసన, ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎనిమిది న జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. 8 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లను కలవడం జరుగుతుందని, సమస్యలను వారికి వివరించి పరిష్కరించకుంటే కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి సమ్మెకు పిలుపు నివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 6, 8న జరిగే ధర్నా, నిరసనలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, బానోత్ బాలాజీ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, వీరస్వామి, యుగేందర్, రంజిత్ కుమార్, దాట్ల శ్రీకాంత్, సురేష్, తిరుపతి, బట్టు రవి, మంచాల వేంకటేశ్వర్లు, వడ్లశ్రీనివాస్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలు విస్తృతపరచాలి...

## - జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ

**కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:**

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి క్షేత్రస్థాయిలో అంగనవాడి సేవలు విస్తృతపరచాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లెనినా అధ్యక్షతన జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బందితో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ.. ప్రతి అంగనవాడి కేంద్రంలో పిల్లల ఎత్తు బరువు క్రమం తప్పకుండా తూచి వారి పెరుగుదల పర్యవేక్షణ పై సమగ్ర నివేదిక అందజేస్తూ పోషణలోప నివారనకు చర్యలు చేపట్టాలని, తీవ్ర పోషణ లోపం, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను వైద్యశాఖ సమన్వయంతో పరీక్షలు నిర్వహించి న్యూట్రిషన్ రిహాబిటేషన్ కేంద్రానికి సిఫార్సు చేసి పోషణలోప నివారణకు చర్యలు చేపట్టాలన్నారు, జిల్లాలో 295 అంగన్వాడి కేంద్రాలలో పెరటి తోట పెంపకాలు చేపట్టడం జరుగుతుందని, తద్వారా వచ్చే పౌష్టికారం అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు అందజేసి పౌష్టిక విలువలు పెంపొందించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన పక్కా భవనాలు, త్రాగునీరు, టాయిలెట్స్ త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో నమోదైన లబ్ధిదారుల హాజరు శాతం వేయాలని ప్రతిరోజు అంగనవాడి కేంద్రం 9 గంటల లోపు తెరిచి షెడ్యూల్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థులకు అందజేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని జె స్వర్ణలత లెనినా , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపర్డెంట్ ముత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ పాషా, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషన్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# వైద్యశాలలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలి: ఆజాద్

## - డిఎంహెచ్ఓ విజయలక్ష్మికి వినతి పత్రం

**గుండాల, నవంబర్ 3 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని నవచైతన్య యువజన సంఘం అధ్యక్షులు ఆజాద్ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పోస్టుమార్టం, మార్చురీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎవరైనా చనిపోతే పోస్టుమార్టం ఇల్లందు తీసుకు వెళ్ళవలసి వస్తుందని కొన్నిసార్లు వెళ్లిన రోజు పోస్టుమార్టం జరుగక బాడీ డి కంపోస్ అవుతుందన్నారు. మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేయాలని ప్రెగ్నెంట్ మహిళలకు వైద్యశాలలోనే స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. శెట్టుపల్లి, సాయనపల్లి, ముత్తాపురం సబ్ సెంటర్లలో కరెంట్ టాయిలెట్స్ సమస్యల్ని పరిష్కరించాలని ముగ్గురు రెగ్యులర్ స్టాఫ్ నర్సులను కేటాయించాలని డిఎంహెచ్ఓ కు యాస్పేరేషన్ బ్లాక్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ వినయ్ ఉదయ్ సతిష్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం జీవన ప్రమాణాన్ని పెంచుతుంది

**ఇల్లందు అర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఇల్లందులో రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో మెడిటేషన్ కార్యక్రమం ఇల్లందు ఏరియా జే.కే కాలనీ లో గల హార్ట్ ఫుల్ ధ్యాన కేంద్రం, రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో సోమవారం మెడిటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఏరియా సేవా అధ్యక్షురాలు వి. రమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ రామచంద్ర మిషన్ ధ్యాన కేంద్రం ఎన్నో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి మేలు చేస్తోందని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో యోగా, ధ్యానం ఎంతో ముఖ్యమని, శారీరక-మానసిక ఆరోగ్యం కోసం ధ్యానం అనుసరించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అలాగే సింగరేణి ఉద్యోగులు ,సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలందరూ ఈ యోగా-ధ్యాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, నిరంతరం ధ్యానం చేయాలని అన్నారు. అలాగే రామచంద్ర మిషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇల్లందు ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే పట్టణ ప్రజల కోసం ఈ మెడిటేషన్ యోగా-ధ్యాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, నిరంతరం ధ్యానం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, సేవ సెక్రెటరి యల్.సులక్షణ, హార్ట్ ఫులు నెస్ హెడ్ క్వార్టర్, హైదరాబాద్ నుండి తెలంగాణ రీజినల్ ఫెసిలిటేటర్ కొత్తపల్లి మధు జోనల్ కోఆర్డినేటర్ టి. వి .రమణ రాధాకృష్ణ, వరప్రసాద్ ,డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆది శేషు ఇల్లందు సెంటర్ కోఆర్డినేటర్ బి.మాధురి, టేకులపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి బసవమ్మ, సేవ మెంబెర్స్, ట్రైనర్స్ పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో దీపారాధనలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):

అశ్వారావుపేటలో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. పుణ్య



స్నానాలు ఆచరించి భక్తులు స్వామివారికి అభిషేకాలను తేనె, ఆవుపాలు, విభూది, పళ్లరసాలు, కొబ్బరినీళ్ళు, పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవోపేతంగా నిర్వహించారు. దీంతో ఆలయాలు హరహర నామ స్మరణతో మారుమ్రోగాయి. పట్టణ పరిధిలోని కోనేటిబజార్‌ల వద్ద వేంచేసి ఉన్న శివాలయం, వాసవి కన్యాకాపరమేశ్వరి దేవస్థానం వద్ద గల శివాలయంతో పాటు మండల పరిధిలోని వినాయకపురం దేవాలయం వద్ద గల శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అదే విధంగా ఆలయాల వద్ద తెల్లవారుజామునుండే భక్తులు దీపారాధనలు చేయడం జరిగింది. అంతేకాకుండా కార్తీకసోమవారం నేపథ్యంలో పలువురు భక్తులు పుట్టలో పాలుపోసి మొక్కుబడులు సమర్పించారు. కోనేటిబజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు

### మండలంలో పర్యటించిన మైనింగ్ శాఖ ఎడి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):

అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని జిల్లా మైనింగ్ శాఖ ఎడి దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్‌తో కలిసి ఇటీవల అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ పరిధి లో మట్టి త్రవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించారు. ఇట్టి ప్రదేశంలో త్రవ్వకాలు జరిపిన మట్టిని మండల స్థాయిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తము మట్టి సరఫరా జరిగినట్లు విచారణలో గుర్తించారు. ఎవరైనా మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించిన, అక్రమ మట్టి రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోనబడునని పేర్కొన్నారు. తదుపరి ఒకవేళ పట్టా భూమిలో మట్టి త్రవ్వకాలు జరిపినట్లయితే దానికి సదరు పట్టాదారు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. మట్టి త్రవ్వకాలు అలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారి యొక్క పట్టాను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పోలీస్, రెవిన్యూ, మైనింగ్ శాఖలు సమన్వయముగా పని చేస్తూ ముందుకు పోతున్నాయని ఎడి దినేష్ కుమార్ తెలిపారు. అలాగే ఇటుక బట్టీల గురించి సంబంధిత రెవిన్యూ అధికారులు జారి చేసే నాలా సర్టిఫికేట్ తప్పని సరి అని పేర్కొన్నారు. అక్రమ మట్టి త్రవ్వకాలు వెంటనే ఆపివేయాలని ఏమైనా తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పెన్షనర్ల మహాధర్నాను జయప్రదం చేయండి

తల్లాడ, నవంబర్ 03, (ప్రభాతవార్త

రిటైర్డ్ ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు, జిల్లా కార్యదర్శి



తాళ్ళూరి వేణు, ఆర్గనైజింగ్ కార్యదర్శి దగ్గుల రఘుపతిరెడ్డి పెన్షనర్లకు విజ్ఞప్తిచేశారు. సోమవారం తల్లాడలో పెన్షనర్ల భవన్‌లో గోడ పత్రికను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్య కోసం ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరసన ధర్నాలో తల్లాడ ప్రాంతానికి చెందిన పెన్షనర్లు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె. రామకృష్ణారావు, మండేపూడి లక్ష్మయ్య, బొరెడ్డి తిరుపతిరెడినడ, హిందూ బ్రహ్మయ్య, మళ్ళీ కోటేశ్వరరావు, దిరిశాల వెంకట రామయ్య, టి. వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కృష్ణారావు, పఠాన్ మధార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసన

క్యారేపల్లి: నవంబర్ 3 (ప్రభాతవార్త

అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. కారేపల్లి మండలం బేకులగూడెం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యేగుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం జరిగిన పోరాటాలలో ఎంతో మంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. మనిషిని మనిషి దోచే సమాజం పోవాలని, కార్మికుల ,కష్టజీవుల రాజ్యం రావాలని, కరపటి కరపటి పొట్టన్న, రాయల సుభాష్ చంద్రబోస్,డివి కృష్ణ, రాయల చంద్రశేఖర్ ఎల్లన్న, ధర్మన్న, యాదన్న, బిక్కు మియా , తుమ్మలపల్లి హనుమంతరావు, గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, పగడాల వెంకన్న, వేములపల్లి కిరణ్,చింతా లక్ష్మి ,టి. సునేన పుల్లారెడ్డి,నాగిరెడ్డి, డి వెంకటేశ్వ రావు, మాదాల నారాయణస్వామి,మాధవ్ అన్న లాంటిఎంతోమంది అమరవీరులు ప్రజల కోసం నిండు జీవితాన్ని అర్పించారని, వారి ఆశయ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, రైతు సంఘం నాయకులు గుగులోత్ తేజ నాయక్ ,టి యు సి ఐ నాయకులు ధారావత్ సక్రు, జోగా నాగేశ్వరరావు బిక్కసారి భాస్కర్ రావు, గుమ్మడి సరోజిని, సురాబాక అనసూయ , కృష్ణ ,రాము ఎర్రన్న ప్రసాద్ , మోహన్ , కనకరాజు, సీతారాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆశ్రమ పాఠశాల బాలికలకు వైద్య పరీక్షలు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల



ఉన్నత పాఠశాలలో పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డి. దివాకర్ సిబ్బందితో కలిసి సోమవారం బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలికల ఆరోగ్య పరిస్థితిని పరీక్షి ంచి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. వారికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ, ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా పిండిప్రోలు జాతీయ రహదారి.

### వెంటనే రోడ్డు మరమతులు చేపట్టాలనితి ప్రజల విజ్ఞప్తి!!

తిరుమలాయపాలెం, అక్టోబర్ 03 (ప్రభాత వార్త)

మండల పరిధిలోని ఖమ్మం వరంగల్ ప్రధాన జాతీయ రహదారి ఇప్పుడు ప్రమాదాలకు నిలయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో కొందరు గ్రామస్తులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం వరంగల్ ప్రధాన జాతీయ రహదారి చింతపల్లి నుండి ఉన్నటువంటి జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, అకాల వర్షాలతో రోడ్డు గుంతల మయంగా మారిందని, వరంగల్ నుండి వస్తున్నటువంటి భారీ వాహనాలతో పూర్తిగా రహదారి ధ్వంసమైందని, నిత్యం ప్రమాదాల బారిన ప్రజలు పడుతున్నారని, ఈ మార్గంలో ప్రయాణం చేయడం అంటే ప్రయాణికులకు నరకయాతనగా మారిందని, వర్షాలతో మరింత దెబ్బతిన రోడ్డును ఎక్కడ చూసినా గుంతలతో ఉందని వాహనదారులు వాడిని తప్పించబోయి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదనను తెలియజేస్తున్నారు. గతంలో ఈ రోడ్డుపై ప్రయాణించిన కొందరు ప్రమాశాలకు గురై ప్రాణాలు పోగొట్టుకున్న వారు కుటుంబాలకు పెద్ద దిక్కులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న కుటుంబాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను నివారించడానికి వెంటనే మంత్రి చొరవ తీసుకొని మరమ్మతులు తక్షణమే చేపట్టాలని శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చామకూరి సునీల్, చిట్టి, పాలవాయి వెంకన్న, షేక్ నాగులమీరా, కట్లోజు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించండి



వైరా టౌన్ నవంబర్ 3 (ప్రభాతవార్త)
కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించాలని, సామినేని రామారావు హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావును అత్యంత దారుణంగా హత్య చేసిన హంతకులను, హత్య చేయించిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఎదుగుదలను ఓర్వలేక రాజకీయ కక్షతో మదిర నియోజకవర్గంలో సంవత్సర కాలంలో కాంగ్రెస్ గుండాలు రెండు రాజకీయ హత్యలు చేసిన ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహం, సహకారంతోనే రామారావును హత్య చేశారని, పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాస రావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, మాగంటి తిరుమల రావు, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు పైడిపల్లి సాంబశివరావు గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కారుమంచి జయరావు, షేక్ మజీద్, కామినేని రవి, షేక్ జానిమియా, షేక్.బిలాల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజావాణి నిర్లక్ష్యం
### ప్రతిసారి కనిపించని అటవీశాఖ, ఎక్సైజ్ శా
### అయినా వారిపై చర్యలు శూన్యం

కారేపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త
మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం అసలు ఉద్దేశ్యం కోల్పోతున్నది. ప్రజల సమస్యలను వినిపించి వెంటనే పరిష్కార మార్గాలు చూపించేందుకు రూపొందించిన ఈ వేదికలో సంబంధిత శాఖలు అటవీశాఖ, ఎక్సైజ్ శాఖ లు గైర్హాజరు కావడం అలవాటుగా మారింది. ఈ శాఖలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడంలేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు.ప్రజావాణికి హాజరుకావాల్సిన కొన్ని శాఖల అధికారులు వారికి బదులు కేవలం కింది స్థాయి సిబ్బందిని పంపి మొక్కుబడిగా కార్యక్రమాన్ని నెట్టేస్తున్న పరిస్థితి మండలంలో నెలకొంది. మరికొందరు అధికారులు అయితే రిజిస్టర్లో సంతకం పెట్టడం కోసం మాత్రమే వస్తూ, ప్రజల సమస్యలు వినకుండానే కార్యాలయం బయటే తిరుగుతూ వెళ్లిపోతున్నారు. ప్రజావాణికి హాజరైన ప్రజలకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజల లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది.ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కోల్పోతున్నారు.ఫలితంగా ప్రజావాణి ప్రభావం తగ్గిపోగా, కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు జోక్యం చేసుకుని, మండల స్థాయిలో జరుగుతున్న ప్రజావాణిపై పర్యవేక్షణ చేపట్టి, హాజరుకాని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ప్రజావాణి ఉద్దేశాన్ని సక్రమంగా అమలు చేస్తూ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై స్పష్టతనిచ్చి ఈ కార్యక్రమానికి పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు సూచిస్తున్నారు.

## భీమా మృతి తీరని లోటు

కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:
గోవిందాల గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య భీమా ఇ టీవల అనారోగ్య కారణాలతో మృతి చెం దారు.సోమవారం నిర్వహించిన దశ దిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మల్లెం పాటి శ్రీని వాస్ రావు,సామ మోహన్ రెడ్డి,వడియా ల కృష్ణ రెడ్డి,తీర్థాల చిదంబర రావు, బట్టు శంకర్ నాయక్,మూడు కృష్ణ ప్రసా ద్ నాయక్ భీమా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాజు నాయక్,జర్పుల భగవాన్,శ్రీను, రాము, లకావత్ భీమా,రాయల వెంకన్న ,జల్లి రాములు, కన్న మాల రాంబాబు, అజ్మీర కుమార్,ఎలమద్ది అప్పా రావు, సతకోటి హనుమంత్ రావు,రాందాస్, చిప్పలపల్లి శ్రీనివాస్ రావు, ఆదూరి ప్రసా ద్,పాలెం మధు,దేవుండ్ల కృష్ణయ్య, మంచాల వెంకన్న, ముప్పాళ్ల రాము, జరపల మోతి లాల్,లకావత్ బాలాజీ, జాటోత్ జాయ్ లూసి నివాళులర్పించారు.భీమా మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:



అయ్యప్ప దీక్షా స్వాముల తో పాటు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన దైవ భక్తి కలి గి ఉండాలని ఖమ్మం ఆద్య హాస్పిటల్ అధినేత, ప్రముఖ డాక్టర్ నారగాని రాంప్రసాద్, స్థానిక టీజీబిఐ మేనేజర్ మనోజ్ గున్న అన్నారు.సోమవారం కామేపల్లి సాయిబాబా మందిరంలో అయ్యప్ప ట్రస్ట్ సేవాసమితి అధ్యక్షులు మొండ్రు పుల్లయ్య గురు స్వామి ఆధ్వ ర్యంలో అయ్యప్ప దీక్ష స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంవత్సరాలుగా నిర్విఘ్నంగా సాగుతున్న ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. మాలాధారులు వివిధ వ్యాపకాలలో పని చేసుకుంటూ వారికి సమయానికి భిక్ష అందించటం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు.దీనిని స్వాములు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 150 మందికి పైగా దీక్ష స్వాములుకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నాగార్జున రావు,మండల వైద్యాధికారి ఎస్.చందన,హైకోర్టు అడ్వ కేట్ తాడేపల్లి వెంకటేశ్వర్లు,పుల్లయ్య గురుస్వామి, తాళ్లూరి జనార్దన్ గురు స్వామి,భారతమ్మ, ఆరుద్రబ్రహ్మం, మురళి వివిధ గ్రామాలకు చెందిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అఖీఖ వేడుకలో మల్లి బాబు యాదవ్

కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం గోవిందాల గ్రామాని కి చెందిన సయ్యద్ ఖాసిం అన్న దంప తుల కూతురు చి.సయ్యద్ యాస్మిన్ సిద్దిక చి.సయ్యద్ తస్వీర్ ల "అఖీఖ " వేడుక కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్ సోమవారం పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు. .ఈ కార్యక్రమంలో భూక్య నాగేంద్రబా బు,పాటిబండ్ల ప్రసాద్,బొడ్డు లక్ష్మీనారాయణ,రాయబరపు కవిరాజు,సయ్యద్ ఇమామ్,గోపి సత్యనారాయణ,నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన భీమ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భీమా మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

కొణిజర్ల నవంబర్ 03 ప్రభాత వార్త:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుఫానుకు పంటలు తుడిచి పెట్టుకొనిపోయి సర్వం కోల్పోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ విజ్ఞప్తి చేశారు.సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి రైతు సంఘం తరఫున,వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంవత్సరం ప్రారంభం నుండి అధిక వర్షాలు తుఫానులు రావటం వల్ల పెసర, పత్తి,వరి పంటలు దెబ్బతిని పూర్తి స్థాయిలో తుడిచిపెట్టుకొని పోవడంతో,రైతులు ఆర్థికంగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీడ్,మొక్కజొన్న ఆడ మగ మొక్కజొన్న నకిలీ విత్తనాలు రైతులకు సరఫరా చేస్తూ కొన్ని కంపెనీలు ఏజెంట్ ద్వారా రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వాలు రైతులకు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా రైతు సంఘం నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, రమేష్, ప్రసాద్,రవి,వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాత లింగాల చెరువు కట్టను పరిశీలించిన గోపాల్ రెడ్డి

కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్టను తెలంగాణ రాష్ట్ర అగ్రి కల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం పరిశీలించారు.ఇటీవల తుఫాన్,అకాల వర్షాలకు వరద ఉధృతితో అలుగు సమీపంలో చెరువు కట్ట కృంగిపోవటంతో ఐబీ అధికారులు చెరువు కట్ట బలోపేతం కొరకు తగు పనులు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో చెరువు కట్టను పరిశీలించారు.చెరువు కట్ట దెబ్బ తినకుండా,రైతులకు ఎటువం టి నష్టం వాటిల్లకుండా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్ని చర్యలు తీసుకుంటు న్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,రైతులు, గ్రామస్తులు, ఐబి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ అలవర్చుకోవాలి



కారేపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త
విద్యార్థులు ప్రధానంగా పోటీ పరీక్షలకు సంసిద్ధమైనందుకు వీలుగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ అలవర్చుకోవాలని మోటివేషన్ స్పీకర్స్ డి రంజిత్ సుధాకర్ అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై మూడు గంటలకు పైగా శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి పర్యవేక్షణలో జరిగిన సదస్సులో స్పీకర్లురంజిత్ సుధాకర్ లు మాట్లాడుతూవ్యక్తిత్వ వికాసం విద్యార్థుల స్వీయఅవగాహన, భావోద్వేగ మేధస్సు మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా వారి మొత్తం శ్రేయస్సుకు దోహదపడుతుం దన్నారు. ఇది మానసిక ఒత్తిడి, ఎదురుదెబ్బలు వ్యక్తుల మధ్య సంఘర్ష ణలను సమర్థవంతంగా నిర్వహించడానికి విద్యార్థులను ఎదుర్కోవడానికి యంత్రాంగాలను సన్నద్ధం చేస్తుందని తెలిపారు ఇది మెరుగైన మానసిక ఆరోగ్యం భావోద్వేగానికి దారితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంఈఓ జయరాజు ఎస్ పి ఓ సుధారాణి, కొండపల్లి శేషు ప్రసాద్ ,అధ్యాపకులు అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక ప్రత్యేక పూజలు.

ఏన్కూరు,నవంబర్ 03, ప్రభాత వార్త



:కార్తీక మాసంలో రెండో సోమవారం కావడంతో బురదరాఘవాపురం ఏనుకూరు గ్రామంలోని శివాలయాలు భక్త జన సందోహంతో కిటకిటలాడాయి.ఎం తో పవిత్రమైన కార్తీక మాసపు రెండో సోమవారం కావడంతో భక్తులు శివాలయము లను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. .దేవాలయాల ప్రాంగణాలలోని ధ్వజస్తంభ వద్ద మట్టి ప్రమిదల్లో ఒత్తులు ఉంచి వాటిని ఆవు నె య్యితో వెలిగించారు.శివాలయాలు శివనామ స్మరణతో మారు మారు మ్రోగాయి. పరమేశ్వరుడికి ఏక దశ రుద్రాభిషేకాలు..లక్ష బిల్వార్చన పూజలు..నిర్వహించారు. శివాలయాలతో పాటు మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి.. శ్రీ పద్మావతి అమ్మవార్ల దేవాలయంలో..గార్లఒడ్డు గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాల యంలో..హిమామ్నగర్ గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో.. తిమ్మారావుపేట..తూతక్క లింగన్నపేట..ఏనుకూరు గ్రామాలలో శ్రీ కోదండ రామాల యాలలో..శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో..మహిళలు..భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.దీంతో భక్తులతో దేవాలయాలన్ని కిటకిటలాడాయి.

## ముగిసిన కార్తీక ఏకాదశి ఉత్సవాలు

కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:
కామేపల్లి లోని గురు మందిరంలో జరిగిన కార్తీకమాస ఉత్సవా లు అత్యంత వైభవంగా సోమవారం ము గిశాయి. మందిరంలో హ రే రామ నామ శివ నామా ఏకాహాలు,భ గవానామ సంకీర్తనలు జరిగాయి.అదే విధంగా శివునికి ఏకాదశి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా రామకృష్ణాపురంలో సువ ర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో రామనామ ఏకాహం జరిగింది.

## ధ్రువీకరణ పత్రాల మంజూరుపై ఆర్ఐపై ఫిర్యాదు

**కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో విద్యార్థులకు సంబంధించి పలు రకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు మరణ ధ్రువీకరణ, జనన, ధ్రువీకరణ ,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కులము, ఆదాయము, నూతన రేషన్ కార్డులు తదితర పత్రాలు, మంజూరులో ఆర్ ఐ ఉమామహేశ్వరరావు జాప్యం, నిరక్ష ్యంల్ల చేస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు బొగ్గుల వెంకటరెడ్డి తో పాటు మరికొందరు సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల దారుల వద్ద నుంచి మ్యామ్యాలు చేస్తున్నట్లు ఫైలు కో ధర సంతకానికి కో రేటు గ్రామాల్లో ప్రైవేటు వ్యక్తులను ఏజెంట్లుగా పెట్టుకుని వ్యవహరిస్తున్నట్లు వారు తాసిల్దార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దరఖాస్తులు చేసిన వాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నెలలు తరబడి దృవీకరణ పత్రాలు ఆలస్యం చేస్తున్నట్లు వారు ఫిర్యాదు చేశారు. ధ్రువీకరణ



పత్రానికి దరఖాస్తుదారునికి పరిశీలనకు నెలలు తరబడి పడుతుందని దీనికిగాను విద్యార్థులు వారి తల్లిదండ్రులు దరఖాస్తుదారులు రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నట్లు అతనిపై చర్యలు తీసుకోవాలని వారు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై తాసిల్దారును వివరణ కోరగా ఆర్ ఐ వన్ పది నెలల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని అతనిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమవుతున్నట్లుపులి సాంబశివుడు తెలిపారు.

## కాశ్మీర మహా పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

**కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజరు గ్రామ సమీపంలో పురాతన ( కల్లూరు అప్పయ్య గుడి ) కాశ్మీర్ మహా పుణ్యక్షేత్రంలో కార్తిక సోమవారం సందర్భంగా తెల్లవారుజామున 3:00 గంటల నుండి శివ నామం స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం పరిసర ప్రాంత గ్రామ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గోత్రనామ అర్చన మరియు అభిషేకములు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్, ఆలయ పూజారి మరియు భక్తులు పాల్గొన్నారు. ప్రత్యూష సమయంలో శివునికి నందీశ్వరునికి ఏకకాలంలో అభిషేక కార్యక్రమం కాశ్మీరా మహా పుణ్యక్షేత్రంలో సాయంత్రము 6 గంటలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. త్రయోదశి రోజు శివునికి నందీశ్వరునికి శ్రీశైలంలో, అరుణాచలంలో నిర్వహించటం జరుగుతుంది. అలానే కల్లూరు కాశ్మీర మహా క్షేత్రంలో త్రయోదశి రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్, ఆలయ అర్చకులు సురేష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## వేంసూర్ ఎంపీడీవో కావ్యను సన్మానించిన మండల అధికారులు

**వేంసూర్,నవంబర్ 3,ప్రభాతవార్త:**

ఇటీవల గ్రూప్ 1 ద్వారా ఎంపికై వేంసూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన డి కావ్య ను,సోమవారం రోజు వేంసూర్ తహసిల్దార్ మాణిక్యరావు ఆధ్వర్యంలో మండల అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావ్య మాట్లాడుతూ, కృషి చేస్తే ఏదైనా సాధించగలమని, కష్టపడితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని, ఆమె అన్నారు. తనను సన్మానించిన మండల



అధికారులకు డి.కావ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేంసూర్ తహసిల్దార్ మాణిక్యరావు,రంజిత్ కుమార్, జేఈ సాయి కుమార్,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణలో మరో ముందడుగు

**- మరో జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం**

**- ఓబీ, ఫ్లైయాష్ లోని రేర్ ఎర్త్ ఎలిమింట్ల వెతికితీతకు పరిశోధన**

**కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోంది. సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒప్పందం ఉద్దేశాలను వివరించారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున దేశ, విదేశాల్లో వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలని నిర్ణయించిందని, వీటిలో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పైన ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించామన్నారు. తాము ఒప్పందం కుదుర్చుకున్న జె ఎన్ ఏ ఆర్ డి డి సి సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు,



అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశంలోనే కాక విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్ లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్ లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటామన్నారు. భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి , శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించు కోవడానికి వీలుంటుందన్నారు.

ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. సింగరేణి తో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణికి మైనింగ్ లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి..

**- విద్యార్థులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ సోమవారం వినతిపత్రం సమర్పించారు.గత ఆరేళ్ల కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాత్విక్, విజయ్ కుమార్, తేజ, వరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.




## సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు కృషి చేసిన ఐఎన్టీయూసీ...

**- బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్...**

**సత్తుపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త:**



సింగరేణి సత్తుపల్లి ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు, జి.ఎం నియామకనికి, సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ ఐఎన్టియుసి నాయకులు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు , జి.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ , ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ సెక్రటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , నాయకులు కోటి , ఐ వి రెడ్డి , మురళి , రాము , వెంకటస్వామి , సతీష్ , శ్రీకాంత్ , రాంబాబు , రాజేందర్ , గోపి , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారులకు చేతి సంచుల పంపిణీ

**కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు చేతి సంచులను డీలర్లు సోమవారం పంపిణీ చేశారు. నవంబర్ నెల నుంచి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు మండల పరిధిలోని 40,000 మందికి రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేస్తున్నట్లు గోడౌన్ ఇంచార్జ్ చిరంజీవి తెలిపారు. సంచులపై సీఎం రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో పాటు అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం, అనే నినాదం ఉంది. ఈ పంపిణీ కార్యక్రమం ఈ వారం రోజులు పాటు కొనసాగుతుందని స్టాక్ పాయింట్ ఇంచార్జి చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు దారుల తోపాటు డీలర్లు స్థానికులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయి

### ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొనాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంఈవో బి.చలపతిరావు వెల్లడించారు.సోమవారం కొత్తకొత్తూరు గ్రామం లోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్



నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేలకొండపల్లి మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు.ఈ క్రీడా పోటీలలో మండలం లోని 18 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తొలిరోజు బాలికలకు కబడ్డీ, వాలీబాల్ , కోకో ఆటల పోటీలను నిర్వహించారు. మంగళవారం బాలురుకు సేమ్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. ఈ రెండు రోజులు జరిగే క్రీడా పోటీలకు పీఎంఆర్ ట్రస్ట్ పిల్లలకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ ప్రిన్సిపల్ బ్రదర్ మిక్కిలి జోసఫ్, ఎవర్ గ్రీన్ ప్రిన్సిపాల్ ప్రగతి, వివిధ ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్ లు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీలకు పిడి, పిఈటి లుగా ఉజ్వల, అన్నపూర్ణ, రమాదేవి, రామకృష్ణ, గోపి, ప్రశాంత్, క్రాంతి తదితరులు వ్యవహరించారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిపిఎం నిరసన ప్రదర్శన

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపియం సీనియర్ రాష్ట్ర నాయకులు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావును దారుణంగా హత్య చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సోమవారం నేలకొండపల్లి నందు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక రావెళ్ళ భవన్ నుంచి సిపియం శ్రేణులు నినాదాలు చేస్తూ పిఎస్ఆర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సామినేని రామారావును హత్య చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని, జోహార్ సామినేని రామారావు, సామినేని రామారావు ఆశయాలను సాధిస్తాం, ఎర్రజెండా వర్ధిల్లాలి, సిపియం జిందాబాద్ అంటూ వారు నినాదాలు చేశారు. అనంతరం, పీఎస్ఆర్ సెంటర్ నందు జరిగిన నిరసన సభలో సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రెండు పర్యాయాలు సామినేని రామారావు పని చేశారని, పాతర్లపాడు గ్రామ సర్పంచ్ గా సామినేని రామారావు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన చెప్పారు. సామినేని రామారావుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను, సిపియం పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ గుండాలు సామినేని రామారావును హత్య చేశారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. సామినేని రామారావును దారుణంగా హత్య చేసిన హంతకులను వెంటనే శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం డివిజన్, మండనాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, పట్టణ సిపియం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్షి ్మ భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, అప్పారావు, సామల మల్లికార్జునరావు, లెనిన్ ,చారి, చావా రామయ్య, పెద్దిరాజు నరసయ్య, వాసంశెట్టి నరసయ్య, మధుసూదన్ , గురజాల వెంకటేశ్వర్లు, సుగుణ, బలుసు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఎకరంకు పంట నష్టపరిహారంగా ప్రభుత్వం రూ.30 వేలు ఇవ్వాలి

### టిడిపి పాలేరు నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్ డిమాండ్

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

మొంధా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని టిడిపి పాలేరు నియోజకవర్గ బాధ్యుల కొండబాల కరుణాకర్ డిమాండ్ చేశారు. ఇటీవల మొంధా తుఫాన్ కారణంగా రామచంద్రాపురం గ్రామంలో వరి పంట దెబ్బతిన్న పొలాలను, పాలేరు నదీ ప్రవాహక



ప్రాంతాల లోని ఇసుక మేటలు వేసిన వరి పంట పొలాలను టిడిపి పాలేరు నియోజకవర్గ బాధ్యులుకొండబాల కరుణాకర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకుల బృందం సోమవారం పరిశీలించింది. పంటలు నష్టపోయిన రైతులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం భీభత్సం సృష్టించిన మొంధా తుఫాను నియోజవర్గం లో వరి పత్తి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారని ఆయన చెప్పారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే అందించాలని ఆయన కోరారు. అనంతరం, ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకున్న భైరవులపల్లి గ్రామంకు చెందిన టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న బోదులబండ గ్రామ నాయకులు తాటికొండ నాగేశ్వరరావును వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సూరపనేని రామక్రిష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అరెకట్ల కొండలరావు, నాయకులు గడిపూడి వెంకటేశ్వరరావు, నల్లమోతు సత్యనారాయణ, అక్కినేని నాగేశ్వరరావు, వీసం శ్రీనివాసరావు, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ దుద్దేల గోపాలరావు, కాసాని బడేమియా, ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహసీల్దార్

*కూసుమంచి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు సెంటర్ ను కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో దళారులను నమ్మి ధాన్యం అమ్ముకుని మోసపోవద్దని తెలిపారు. సన్నరకానికి ప్రభుత్వం మద్దతు ధరతోపాటు బోనస్ ఇస్తుందని అన్నారు. సమాఖ్య సభ్యులనుద్దేశించి కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్, ఎంపీఓ రాంచందర్ రావు, అగ్రికల్చర్ ఏఓ రామడుగు వాణి, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, సీసీ, శ్రీ వెంకటేశ్వర గ్రామ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, వీవోఏ, రైతులు పాల్గొన్నారు






## ఈనెల 7న పెన్షనర్ల ఛలో హైదరాబాద్..

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ విజయవంతం చేయాలని పిలుపు

*కూసుమంచి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :*

రిటైర్డ్ ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు సోమవారం పెన్షనర్లకు పిలుపునిచ్చారు. గత 19నెలలుగా రిటైర్ అయిన




ఉద్యోగులకు రావలసిన జీపీఎఫ్ గ్రాచుటీ సరెండర్ లీవ్ కమ్యూటేషన్ తదితర ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయకుండా పెన్షనర్లను మాన సికంగా ఇబ్బందులకు గురి చేయడం వలన కొంతమంది పెన్షనర్లు మరణి ంచారని మరి కొంతమంది అనారోగ్యంతో ఆసుపత్రిపాలయ్యారని వార న్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను పెన్షనర్లను ఇబ్బందులకు గురి చేయడం వలన ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎన్నో ఆశలతో ఉన్న ఉద్యోగులను పెన్షనర్లను తీవ్ర నిరాశలకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విధానాలు నిరసిస్తూ ఈ నెల 7న హైదరాబాదులో నీ ఇందిరా పార్కు వద్ద జరిగే పెన్షనర్ల నిరసన ధర్నాలు పెద్ద ఎత్తున జిల్లాలోని పెన్షనర్లందరూ పాల్గొనాలని తెలిపారు. సోమవారం కూసుమంచి మండల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధ్యక్షులు రావెళ్ల రామయ్య అధ్యక్షులు జరిగిన సమావేశంలో మండల శాఖ కార్యదర్శి దాములూరి అప్పారావు, మండల నాయకులు డీ నరసయ్య, బీ రామిరెడ్డి, ఎం నాగులు, జిల్లా నాయకులు రమణ యాదవ్, రాంబాబు, సంజీవరెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం చెరువుమాదారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఇది రైతు ప్రభుత్వం అని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో రైతులు పండించిన పంటలను విక్రయించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తాహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి యం.రాధ, ఆర్ఐ ఆలస్యం మధుసూదన్ రావు, ఏపీఎం సురేందర్, ఏఎంసి డైరక్టర్ రవి,రైతులు, గ్రామ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీటెక్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలకు తాళాలు

## ఫీజు బకాయిల కోసం ప్రైవేటు కళాశాలల ఉద్యమం

## బకాయిలు చెల్లించేంతవరకు నిరవధికంగా బంద్

## ప్రవేట్ కళాశాలల మేనేజ్మెంట్ వెల్లడి

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 3, ప్రభాతవార్త**

బీటెక్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ సోమవారం ప్రవేట్ వృత్తి విద్యా కళాశాలల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ , బిఈడి, పాలిటెక్నికల్, పీజీ కళాశాలలకు తాళాలు వేసి బంద్ పాటించారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రవేట్ కళాశాలల మేనేజ్మెంట్ మళ్లీ ఉద్యమం బాట పట్టింది. దీంతో ప్రవేట్ వృత్తి విద్యా కళాశాలలు మూతపడడంతో సోమవారం విద్యార్థులకు తరగతులు బంద్ అయ్యాయి. ప్రైవేటు కళాశాలలుఇంజనీరింగ్ కళాశాలలు , డిగ్రీ కళాశాలలు, వృత్తి విద్య కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా రియంబర్స్మెంట్ ఫీజు బకాయిలు మంజూరు చేయకపోవడంతో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం మరోసారి నిరవధిక బంద్ నిర్వహించారు.దసరాకు ముందు బీటెక్ ,డిగ్రీ, ప్రొఫెషనల్ కళాశాలలన్నీ రియంబర్స్మెంట్ ఫీజుల కోసం పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యమించారు. అప్పుడు కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసివేసి తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. వారం రోజులపాటు కళాశాలలన్నీ మూతపడడంతో బీటెక్, డిగ్రీ , వృత్తి విద్యా కళాశాలల విద్యార్థులు రోడ్డు




ఎక్కారు. ధర్నాలు, ర్యాలీలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు.దీంతో తప్పనిసరి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కళాశాలల్లో తరగతులు యధావిధిగా నిర్వహించారు. బీటెక్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 1200 కోట్ల రూపాయలలో 600 కోట్ల రూపాయలను దసరా వరకు, మరో 600 కోట్ల రూపాయలను దీపావళి లోగా చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.కానీ మొదటి విడతగా ఇస్తామన్నా 600 కోట్ల రూపాయలలో కేవలం 300 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేశారు. మొత్తం మీద 1200 కోట్ల రూపాయల బకాయిలలో ఇప్పటివరకు 300 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేయడంతో ఇంకా 900 కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్ లోనే ఉన్నాయి .కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రవేట్ కళాశాలల కు రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయల బకాయిలు మంజూరు చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఈ బకాయిలు మంజూరు చేయకపోవడంతో సోమవారం నుంచి మరొకసారి ప్రైవేటు కళాశాలలను మూసివేసి ప్రైవేట్ మేనేజ్మెంట్లు తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని బీటెక్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాల పరిస్థితి తలకు మించిన భారంగా పరిణమించింది. ప్రభుత్వం చెప్పినట్లుగా 1200 కోట్లలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు 900 కోట్ల రూపాయలను విడుదల చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోకపోవడంతో జిల్లాలోని కళాశాలల పరిస్థితులు దారుణంగా మారాయి. కళాశాలల భవనాల అద్దెలు, అధ్యాపకుల, సిబ్బంది జీతభత్యాలు, కాలేజీ బస్సుల నిర్వహణ, అన్ని ల్యాబుల నిర్వహణ, విద్యార్థినిల భద్రత , ఫర్నిచర్ కొనుగోళ్లు, కరెంటు ఛార్జీలు తదితర విద్యా వనరులను నిర్వహించడం యాజమాన్యాలకు తలకు మించిన భారంగా మారింది. కళాశాలల నిర్వహణకు యాజమాన్యాలు ప్రతి నెల నెలా అప్పులపాలు కావలసిన దుస్థితి నెలకొంది. పీకల్లోతూ అప్పుల భారంతో కళాశాలలను నిర్వహించలేని పరిస్థితులు దాపురించాయి. విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడానికి కళాశాలలకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ నిర్వహిస్తున్న కళాశాలల బందుకు విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాయి.

### బకాయిలు చెల్లించేంతవరకు నిరవధిక బంద్...

ప్రైవేటు కళాశాలల మేనేజ్మెంట్. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను పూర్తిగా చెల్లించేంతవరకు కళాశాలల బంద్ నిరవధికంగా ఉంటుందని ప్రైవేటు వృత్తివిద్యా కళాశాలల మేనేజ్మెంట్ నాయకులు తెలియజేశారు. రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో తాము కళాశాలలను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ విద్యార్థులకు అత్యుత్తమ నైపుణ్యాలను అందిస్తున్న ప్రైవేటు వృత్తి విద్యా కళాశాలలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.



# శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

## కార్తీక సోమవారం స్వామి వారికి అభిషేకాలు

**ఖమ్మం కల్చరల్, నవంబర్ 3, ప్రభాతవార్త:**



శివునికి ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాస మహోత్సవాలలో భాగం గా కార్తీక సోమవారం శివాలయాల్లో అభిషేకాలు జరిపారు. నగరంలోని శివాలయం, శ్రీసత్య నారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవ స్థానం, శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, ప్రభాతాకీస్ రోడ్డులోని సీతరామ చంద్రస్వామి ఆలయం, ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం, మరో 7 శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరి పారు. కార్తీక రెండవ సోమవారం కావడంతో ఆలయా లు భక్తులతో కిటకిట్లాడై. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అత్యంత పవిత్రమైన కార్తీక సోమవారం సందర్భంగా భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో . ఆశేష భక్తులు వేకువ జామున ఆలయాన్ని చేరుకొని గుంటు మల్లేశ్వస్వామికి అభిషేకాలు జరిపి హారతి తీసుకున్నారు. ఈ దేవాలయంలోని నాగ దేవతకు దీపారాధనలు చేశారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు.రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఈవో రామకోటేశ్వరావు ,తోటకూరి వెంకటేశ్వర్లు, రామారావు. పూజారులు దాములూరి వీరభద్రం, దాములూరి క్రిష్ణశర్మ తాళ్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# చేపల ఉత్పత్తి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

## చేప పిల్లలను సకాలంలో చెరువుల్లో వదలాలి

## వీడియో కాన్ఫరెన్స్ మంత్రి వాకాటి శ్రీహరి

**కొత్తగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త**

చేపల ఉత్పత్తి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, చేప పిల్లలను సకాలంలో చెరువుల్లో వదలాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపల ఉత్పత్తి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో సోమవారం హైదరాబాద్ నుండి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించామని, ఇందుకోసం రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించామని తెలిపారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలు టెండర్ ప్రక్రియ పూర్తయిన జిల్లాల్లో చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం



ప్రారంభమైందని చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాంసాహారంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు చేపల ప్రోటీన్ విలువ, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ఆక్వా కల్చర్



అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను సకాలంలో వదులుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైందని, మిగిలిన చెరువుల్లో నీటి లభ్యతను పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని చేప పిల్లల వదలికకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు మరియు లబ్ధిదారుల వివరాలను నమోదు చేసేందుకు“టీ మత్స్య మొబైల్ యాప్” పై ఇప్పటికే అవగాహన కల్పించామని, ప్రతి లబ్ధిదారు ఇందులో తమ వివరాలను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా మత్స్యశాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.